LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,262 | పేజీలు -12 | శనివారం - 17 - అక్టోంబర్ - 2026 | వెల రూ.2/-

మద్యం సీసాలు పెట్టి అరెస్ట్ చేశారు.. ఇది పోలీసుల నాటకం: అంబటి రాంబాబు

- స్థానిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను ప్రభుత్వం టార్గెట్ చేస్తోందని అంబటి ఆరోపణ
- దాచేపల్లి అభ్యర్థిని మద్యం కేసులో అక్రమంగా ఇరికించారని విమర్శ
- ఏకగ్రీవాల కోసమే పోలీసులు తప్పుడు కేసులు పెడుతున్నారన్న అంబటి

జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన

తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ.. సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ

- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు మిగతా 2 లో

రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

- కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపణ
- పది నెలల్లో మోదీ సర్కార్ పడిపోతుందని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ
- 2029 వరకు మోదీ ప్రధానిగా ఉండాలని ప్రజలు తీర్పు ఇచ్చారని వ్యాఖ్య

హైదరాబాద్: కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. మిగతా 2 లో



ఖైరతాబాద్ ఉపఎన్నికలో బలమైన అభ్యర్థిని నిలబెడతాం: కవిత

- ఖైరతాబాద్ ఉపఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందన్న కవిత
- రేవంత్ పాలన పక్కన పెట్టేశారని విమర్శ
- రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉంటామని వెల్లడి

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికపై స్పందించారు. మిగతా 2 లో

ఇది కాంగ్రెస్ చేతగానితనం వల్ల వచ్చిన కరవు.. 1,000 టీఎంసీల నీళ్లను వృథాగా దిగువకు వదిలారు: కేటీఆర్

- తెలంగాణలో నీటి ఎద్దడికి కాంగ్రెస్ నిర్లక్ష్యమే కారణమని కేటీఆర్ ఆరోపణ
- 1,000 టీఎంసీల గోదావరి, కృష్ణా జలాలు వృథాగా దిగువకు వెళ్లాయని వ్యాఖ్య
- కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా వినియోగించలేదని విమర్శ
- పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి పంపులు ఆన్ చేయలేదని ఆరోపణ

ఎల్‌నినోను ఎదుర్కొనడానికి ప్రజలకు అండగా నిలబడాలి

రాష్ట్ర రైతాంగంతో పాటు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- ప్రకృతి ప్రకోపించడంతో తలెత్తిన ఈ విపత్తును ఎదుర్కొనడంలో కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించాలి
- ఎల్‌నినో వల్ల ఉత్పన్నమైన పరిస్థితులపై దసరా పండుగ తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు
- పరిస్థితి తీవ్రతపై ఆ సమావేశంలో అన్ని పార్టీల సలహాలు, సూచనలు తీసుకుంటాం
- నవంబర్ మొదటి వారంలో అఖిల పక్ష ప్రతినిధి బృందంతో కలిసి ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి గారిని కలిసి సహకారం కోరుతాం

హైదరాబాద్: ఎల్‌నినో కారణంగా తలెత్తిన సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనడానికి రాష్ట్ర రైతాంగంతో పాటు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రకృతి ప్రకోపించడంతో తలెత్తిన ఈ విపత్తును ఎదుర్కొనడంలో కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించాలని కోరారు. ఎల్‌నినో వల్ల ఉత్పన్నమైన పరిస్థితులపై దసరా పండుగ తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరిస్థితి తీవ్రతపై ఆ సమావేశంలో అన్ని పార్టీల సలహాలు, సూచనలు మిగతా 2 లో

అమెరికా మంత్రి పర్యటన: జైశంకర్‌పై రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో రాజకీయ దుమారం

విదేశాంగ మంత్రి జైశంకర్‌ను 'రూబియో సిబ్బంది' అంటూ పరోక్షంగా వ్యాఖ్యలు

- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనపై రాహుల్ గాంధీ విమర్శలు
- విదేశాంగ శాఖ అధికారులు గందరగోళంలో ఉన్నారంటూ 'ఎక్స్' వేదికగా పోస్ట్

ఢిల్లీ: అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత పర్యటనకు ముందే రాజకీయ వివాదం నెలకొంది. ఈ పర్యటన నేపథ్యంలో మిగతా 2 లో

విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్.. నారా భువనేశ్వరికి చంద్రబాబు అభినందనలు

- విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ రక్త నిధి కేంద్రం ఏర్పాటును అభినందించిన సీఎం చంద్రబాబు
- సంస్థ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి బృందానికి ప్రత్యేక అభినందనలు
- తలసేమియా చిన్నారులకు ఉచిత రక్తం అందించడం గొప్ప మానవీయ సేవ అని కొనియాడారు
- విద్యా, వైద్య రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలను ప్రస్తావించిన ముఖ్యమంత్రి
- ప్రాణ రక్షణే లక్ష్యంగా ట్రస్ట్ ముందుకు సాగాలని ఆకాంక్ష

జనసేన 'గ్రాడ్యుయేట్ ఎక్స్ ప్రెస్' ప్రారంభించిన పవన్ కల్యాణ్

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జనసేన ప్రచార రథం ప్రారంభం
- 'గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్'ను జెండా ఊపి ప్రారంభించిన పవన్ కల్యాణ్
- అభ్యర్థి గడల శ్రీనివాసరావు గెలుపునకు పలు సూచనలు
- యువత సమస్యలు తెలుసుకునే వేదికగా ఉండాలని పిలుపు

బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర.. రాహుల్‌పై రాజ్‌నాథ్ సంచలన ఆరోపణలు

భారత్‌లో బంగ్లాదేశ్ తరహా పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రాజ్‌నాథ్ ఆరోపణ

ప్రజాస్వామ్యం పేరుతో దేశంలో అరాచకం సృష్టించాలని చూస్తోందని విమర్శ

జెలెన్‌స్కీ సరైన వ్యక్తి కాదు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై ట్రంప్ తీవ్ర విమర్శలు

- పుతిన్‌తో కంటే జెలెన్‌స్కీతో వ్యవహరించడమే కష్టమన్న ట్రంప్
- ఉక్రెయిన్ ప్రజలు మరో వ్యక్తిని ఎన్నుకుంటే మంచిదని సూచన

ఢిల్లీ: ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జెలెన్‌స్కీ అమెరికాతో మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

జెలెన్‌స్కీ సరైన వ్యక్తి కాదు: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఢిల్లీ: ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జెలెన్‌స్కీ అమెరికాతో వ్యవహరించడానికి సరైన వ్యక్తి కాదని, రష్యా అధ్యక్షుడు పుతిన్ కంటే అతనితో చర్చలు జరపడమే కష్టంగా ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ ప్రజలు మరో నాయకుడిని ఎన్నుకుంటే మంచిదని కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా ఆయిల్ రిఫైనరీలపై ఉక్రెయిన్ మళ్ళీ దాడులు ప్రారంభించడంపై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులను అవమానకరంగా ఆయన అభివర్ణించారు. శాంతి కావాలని పైకి చెబుతూనే, జెలెన్‌స్కీ యుద్ధాన్ని కొనసాగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రపంచానికి ఇంధనం అవసరమైన తరుణంలో రిఫైనరీలపై దాడులు చేయడం సరికాదన్నారు. కొన్ని రోజుల క్రితం ట్రంప్ ఏకపక్షంగా ప్రకటించిన 'ఇంధన కాల్పుల విరమణ' ఒప్పందాన్ని రష్యా గౌరవించలేదని ఉక్రెయిన్ ఆరోపించింది. విరామ సమయంలోనూ రష్యా తమ ఇంధన వ్యవస్థలపై దాడులు కొనసాగించిందని, అందుకే తాము తిరిగి దాడులు ప్రారంభించాల్సి వచ్చిందని అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. దాడులపై ఉన్న ఆంక్షలు ఎత్తివేస్తున్నట్లు ఆయన తేల్చిచెప్పారు. ఈ పరిణామాల నడుమ, ఉక్రెయిన్ డ్రోన్లు రష్యాలోని రియాజాన్ ప్రాంతంలో ఉన్న ఆయిల్ రిఫైనరీపై దాడి చేయగా, భారీగా మంటలు చెలరేగాయి. మరోవైపు, మధ్య ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన డ్రోన్ దాడుల్లో ముగ్గురు పౌరులు మరణించగా, మరో ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్ళీ తారస్థాయికి చేరాయి.

ఎల్‌నినోను ఎదుర్కొనడానికి ప్రజలకు అండగా నిలబడాలి

హైదరాబాద్: ఎల్‌నినో కారణంగా తలెత్తిన సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనడానికి రాష్ట్ర రైతాంగంతో పాటు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రకృతి ప్రకోపించడంతో తలెత్తిన ఈ విపత్తును ఎదుర్కొనడంలో కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించాలని కోరారు. ఎల్‌నినో వల్ల ఉత్పన్నమైన పరిస్థితులపై దసరా పండుగ తర్వాత అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరిస్థితి తీవ్రతపై ఆ సమావేశంలో అన్ని పార్టీల సలహాలు, సూచనలు తీసుకుంటామని చెప్పారు. ఆ తర్వాత నవంబర్ మొదటి వారంలో అఖిల పక్ష ప్రతినిధి బృందంతో కలిసి ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి గారిని కలిసి సహకారం కోరుతామని చెప్పారు. ఈ సంక్షోభ కాలం నుంచి గట్టెక్కడానికి తీసుకోవలసిన చర్యలపై ముఖ్యమంత్రి అన్ని శాఖలను అప్రమత్తం చేశారు.ముఖ్యమంత్రి అందుబాటులో ఉన్న మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమావేశమై ఎల్‌నినో ప్రభావం, వర్షాభావం, సాగు, తాగునీటి ఎద్దడి, తద్వారా ఉత్పన్నమయ్యే పరిస్థితులపై సమగ్రంగా సమీక్షించారు. ఎల్‌నినో కారణంగా ఉత్పన్నమయ్యే పరిస్థితులు, తీసుకోవలసిన చర్యలపై ప్రణాళికల గురించి ముఖ్యమంత్రి వివరించి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రైతులు పెద్ద మనసుతో ఎండాకాలం పంటలు వేయడం తగ్గించుకోవాలి. ఒక సీజన్ పంట పండించే పనులను వాయిదా వేసుకొని, ఉన్న నీటిని తాగడానికి వినియోగించుకోవాలి. ఎల్‌నినోను ఎదుర్కొనడానికి ప్రజలకు అండగా నిలబడాలని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నా. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా, తప్పుడు ప్రచారం నమ్మి వరి పంటలు వేస్తే నీరు అందించలేక పంటలు ఎండిపోయి పెట్టుబడి నష్టపోవడమే కాకుండా మోటార్లు, మీటర్లు కాలిపోయే పరిస్థితులు తలెత్తుతాయి. పెద్దమనసుతో ఒక సీజన్‌ను వాయిదా వేసుకోవాలి. రైతులతో పాటు ఈ సంక్షోభ పరిస్థితుల్లో భూమిలేని నిరుపేద కూలీలను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఈసారి 2.5 లక్షల మంది ఉపాధి హామీ కూలీ పనులకు వస్తున్నారు. ఉపాధి హామీ పనుల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి గారికి సూచించడం జరిగింది. ప్రస్తుత కాలంలో పంట నష్టపోయిన వారికి, ఎండాకాలంలో వాయిదా వేసుకునే పంట నష్టానికి కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకృతి విపత్తుల నిధి నుంచి సహకారం అందించాలి. మార్చి నెలలో ఉండే ఎండలు ఇప్పుడే ఉన్నాయి. 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. రానున్న కాలంలో నీరు, విద్యుత్ విషయంలో తీవ్ర సమస్య ఎదుర్కోబోతున్నాం. ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురుస్తాయని, ఆరుతడి పంటలు వేసుకోవాలని వర్షాకాలం ప్రారంభం నుంచి చెబుతూవచ్చాం. గడిచిన 3 సంవత్సరాల్లో సగటున 15 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం ఉండగా, ఈరోజు 20 వేల మెగావాట్లకు చేరుకుంది. 2014-15 నాటికి సగటున 6500 --7,000 మెగావాట్ల వినియోగం ఉండగా, ఈ 13 ఏళ్లలో 14 వేల మెగావాట్ల వినియోగం పెరిగింది. గడిచిన రెండేళ్లలో ఆరేడు వేల వినియోగం పెరిగింది. ఈ పరిస్థితుల్లో కూడా రైతులకు, పరిశ్రమలకు వీలైనంత మేరకు విద్యుత్ అందించడానికి అహర్నిశలు కృషి చేస్తున్నాం. ఇంకో 15 - 20 రోజుల్లో వర్షాకాలం పంటలు కోతలు అయిపోతాయి. చేతికొచ్చిన పంట ఎండిపోకూడదు. రైతుకు నష్టం, కష్టం రాకూడదు. రైతును ఆదుకోవాలనే ఆలోచనతో.. మార్కెట్‌లో ఎక్కడ, ఏ రేటుకు దొరికినా విద్యుత్‌ను కొనుగోలు చేసి రైతులకు అందించే ప్రయత్నం చేస్తున్నాం. తెలంగాణ మాత్రమే కాకుండా అనేక రాష్ట్రాలు విద్యుత్ కొరతను ఎదుర్కొంటున్నాయి. ఉత్పత్తికన్నా వినియోగం పెరగడంతో విద్యుత్ లభించని పరిస్థితులు తలెత్తాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో రైతులు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశాం. చలికాలం ప్రారంభానికి ముందే రిజర్వాయర్లు వట్టిపోయే పరిస్థితులు వచ్చాయి. పోయిన సంవత్సరం ఇదే సమయానికి రిజర్వాయర్లలో 462 టీఎంసీల నీరుండగా, ఇప్పుడు 200 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. అందుబాటులో ఉన్న నీటిని రాబోయే జూన్ వరకు 8 నుంచి 10 నెలలు పొదుపుగా వాడుకోవలసిన అవసరముంది. తాగునీటికే కష్టమైన పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో 24 వేల గ్రామాలకు మంచినీటి సరఫరా చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలోని దాదాపు వంద దేశాల్లో ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా తీవ్రమైన నీటి ఎద్దడి, ఎండ వేడిమితో పాటు రకరకాల సమస్యలు ఉత్పన్నం కాబోతున్నాయని శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించారు. ప్రజలు, ముఖ్యంగా రైతాంగం అప్రమత్తంగా ఉండాల్సిన సమయం. ఎల్‌నినో ప్రభావం మొదటగా రైతాంగంపై ప్రభావం చూపనుంది. ముఖ్యంగా సాగునీరు, తాగునీరుతో పాటు విద్యుత్ రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. తద్వారా పరిశ్రమలు, ప్రజా జీవితం, దినసరి కార్యక్రమాలపైన కూడా తీవ్రమైన ప్రభావం పడనుంది. కనీవినీ ఎరుగని విద్యుత్ వినియోగం జరుగుతోంది. ఉత్పత్తి చేయగలిగిన రాష్ట్రాల నుంచి కేంద్రం సెంట్రల్ పూల్ నుంచి రాష్ట్రానికి సబ్సిడీపై అదనంగా విద్యుత్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. మన అవసరాలకు అనుగుణంగా రాబోయే 10 నెలల వినియోగం ఎంత అవసరమో అంచనా వేసి అందుకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ఆశిస్తున్నాం. ఒక విపత్తు సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంతో పాటు రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ, ఇతర రాజకీయ పార్టీలు, సంఘాలు, మహిళా, విద్యార్థి సంఘాలు సహకరించాలని విజ్ఞప్తి. ఈ ప్రకృతి విపత్తును జయించడానికి అందరి సహకారం కావాలి. ఎల్‌నినో విపత్తుకు సంబంధించి తప్పుడు సమాచారాన్ని ఎవరూ వ్యాప్తి చేయొద్దు. ఎల్‌నినో కారణంగా తలెత్తిన పరిస్థితుల నేపథ్యంలో 24 గంటల పాటు ప్రజలకు సరైన సమాచారం అందించడానికి ప్రత్యేకంగా ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాం. అపోహలు, తప్పుడు ప్రచారం కల్పించకుండా ప్రభుత్వం తరఫున ఎప్పటికప్పుడు సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్‌తో ఒక వార్ రూమ్‌ను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తూ పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేసుకుంటూ భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తాం. సాగునీరు, తాగునీటిని ఆదా చేసుకోవడం, కూలీలకు పనులు కల్పించడంతో పాటు పశువులకు గ్రాసం, తాగునీరు అవసరాలకు సంబంధించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఆరోగ్య పరంగా ఏ కష్టమొచ్చిన నిరుపేదలను ఆదుకోవడానికి వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి గారు సవివరంగా తెలిపారు. ఈ విపత్తు పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి నేతృత్వంలో సబ్ కమిటీని నియమించారు. అలాగే ప్రజలకు ఎప్పటికప్పుడు అధికారికంగా సమాచారం అందించడానికి సీఎం సలహాదారు కే. రామకృష్ణ రావు గారిని నోడల్ అధికారిగా నియమించారు.

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి శుక్రవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారెను వారు సమర్పించారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో వారిని అమ్మవారి దర్శనానికి తీసుకువెళ్లారు. గర్భాలయంలో చంద్రబాబు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పట్టువస్త్రాలను, ఆయన అర్ధాంగి సారెను అమ్మవారికి సమర్పించారు. దర్శనం ముగిసిన అనంతరం, ఆలయ పండితులు ముఖ్యమంత్రి దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం వారికి అమ్మవారి తీర్థప్రసాదాలను, జ్ఞాపికను అందజేశారు. దసరా నవరాత్రుల సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం..
చర్చలు చివరి దశలో ఉన్నాయన్న నిర్మల!

ఢిల్లీ: భారత్-అమెరికా మధ్య ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం త్వరలోనే కార్యరూపం దాల్చనుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అమెరికాతో జరుగుతున్న చర్చలు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయని ఆమె తెలిపారు. బ్యాంకాక్‌లో నిర్వహిస్తున్న ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల్లో భాగంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి దశ ఇప్పటికే ఖరారైందని, ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్ట్) సిద్ధం చేస్తున్నట్లు వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తనకు వివరించారని నిర్మల తెలిపారు. త్వరలోనే ఈ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వాణిజ్యంతో పాటు, ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో భారత ఆర్థిక వ్యవస్థ పనితీరుపై కూడా మంత్రి ప్రసంగించారు. అంతర్జాతీయంగా అనేక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ, భారత్ స్థిరమైన వృద్ధిని సాధిస్తోందని పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తదుపరి కాలంలో, గత నాలుగైదేళ్లుగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా భారత్ నిలిచిందని ఆమె గుర్తుచేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న సమ్మిళిత వృద్ధి విధానాలు, నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులు, కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ వంటి చర్యల వల్లే ఇది సాధ్యమైందని ఆమె వివరించారు. ప్రజాధనం వినియోగం పట్ల ప్రభుత్వానికి పూర్తి జవాబుదారీతనం ఉందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

ఖైరతాబాద్ ఉపఎన్నికలో బలమైన అభ్యర్థిని నిలబెడతాం: కవిత

హైదరాబాద్: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికపై స్పందించారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని, బలమైన అభ్యర్థిని నిలబెడతామని ఆమె ప్రకటించారు. దసరా రోజున ఒక ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా ప్రకటిస్తామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి రాజకీయాలపైనే దృష్టి సారిస్తున్నారని కవిత ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు కరవుతో అల్లాడుతుంటే, ముఖ్యమంత్రి మాత్రం గోవా, ఢిల్లీ పర్యటనల్లో బిజీగా ఉన్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉండి క్షేత్రస్థాయిలో పోరాడతామని కవిత స్పష్టం చేశారు. నవంబర్ చివరి వరకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పనులను వెంటనే పునరుద్ధరించి పూర్తి చేయాలని కోరారు. పారదర్శకత కోసం ఇకపై అన్ని ఎన్నికలను ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్లోబల్ సమ్మిట్‌పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయకపోతే అడ్డుకుంటామని హెచ్చరించారు.

రాహుల్ తాటాకు చప్పుళ్లకు భయపడం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలను ఆయన "తాటాకు చప్పుళ్లు"గా అభివర్ణించారు. ప్రజాతీర్పును గౌరవించకుండా, దేశంలో అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలదోయాలని విపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్షాలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "పది నెలల్లో మోదీ ప్రభుత్వం కూలిపోతుంది" అంటూ కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఆయన, ఇది ప్రజాతీర్పును అవమానించడమేనని పేర్కొన్నారు. "ప్రధానిగా నరేంద్ర మోదీ 2029 వరకు కొనసాగాలని ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అయితే, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి దేశాల్లో ప్రభుత్వాలను మార్చినట్లుగా ఇక్కడ కూడా చేయాలని ప్రతిపక్షాలు దింపుడుకల్లం ఆశలతో ఉన్నాయి. వారి ఆశలు ఎప్పటికీ నెరవేరవు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు. ప్రపంచ దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం స్థిరంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసే తాటాకు చప్పుళ్లకు మోదీ ప్రభుత్వం భయపడదని, తమ ప్రభుత్వం అత్యంత స్థిరంగా ఉందని, పూర్తికాలం కొనసాగుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో
ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండంటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్..
నారా భువనేశ్వరికి చంద్రబాబు అభినందనలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలపై ప్రశంసల వర్షం కురిపించారు. విజయవాడలో కొత్తగా ఎన్టీఆర్ ట్రస్ట్ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో, ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రక్తం అందక ఏ ఒక్క ప్రాణమూ ప్రమాదంలో పడకూడదనే గొప్ప సంకల్పంతో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన అర్ధాంగి, సంస్థ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి, ఆమె బృందానికి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. "ఒక్కరి రక్తదానం ఆపదలో ఉన్న మరో కుటుంబానికి జీవన ప్రదాత అవుతుంది. ప్రాణాపాయంలో ఉన్నవారికి పునర్జన్మనిస్తుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా రక్తం అందించాలనే నిర్ణయం గొప్ప మానవీయ సేవ అని ఆయన కొనియాడారు. కేవలం బ్లడ్ బ్యాంక్ మాత్రమే కాకుండా, విద్యా, వైద్యం, మహిళా సాధికారత వంటి ఎన్నో రంగాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను చంద్రబాబు గుర్తుచేశారు. 'సంజీవని మొబైల్ క్లినిక్స్' ద్వారా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలు చేరవేయడం స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ప్రతి సేవలో మానవత్వం, ప్రతి ప్రయత్నంలో ప్రాణ రక్షణే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ తన సేవలను మరింతగా విస్తరించి, ఎంతో మందికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

జనసేన 'గ్రాడ్యుయేట్ ఎక్స్ ప్రెస్' ప్రారంభించిన పవన్ కల్యాణ్

హైదరాబాద్: ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి జనసేన సిద్ధమైంది. ఈ ఎన్నికల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'జనసేన గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్' ప్రచార రథాన్ని పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ శుక్రవారం హైదరాబాదులో ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా బరిలో ఉన్న డాక్టర్ గడల శ్రీనివాసరావుకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రచారానికి సంబంధించి ఆయనకు పలు సూచనలు చేశారు. ఈ 'గ్రాడ్యుయేట్ ఎక్స్‌ప్రెస్' కేవలం ఎన్నికల ప్రచార వాహనంగానే పరిమితం కాకూడదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలను నిరంతరం తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేసే ఒక ప్రజాసేవా వేదికగా ఇది కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. హైదరాబాదులోని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

మద్యం సీసాలు పెట్టి అరెస్ట్ చేశారు.. ఇది పోలీసుల నాటకం: అంబటి రాంబాబు

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని అధికార కూటమి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని కుట్రలకు పాల్పడుతోందని వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. దాచేపల్లి నగర పంచాయతీ వైసీపీ అభ్యర్థి కొప్పుల రవికుమార్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ మద్యం అక్రమంగా నిల్వ ఉంచారనే నెపంతో పోలీసులు సోదాలు చేసి, వారే మద్యం సీసాలు పెట్టి నాటకీయంగా రవికుమార్‌ను అరెస్ట్ చేశారని అంబటి ఆరోపించారు. రవికుమార్ పోటీలో ఉంటే అధికార కూటమికి ఎందుకంత భయమని ఆయన ప్రశ్నించారు. తప్పుడు కేసులు పెట్టి, ఎన్నికలను ఏకగ్రీవం చేసుకోవడానికే ఈ అరెస్ట్ చేశారని విమర్శించారు. రవికుమార్ ఆర్థికంగా బలమైన కుటుంబానికి చెందినవారని, ఆయన తండ్రి సాంబయ్య గతంలో చైర్మన్‌గా పనిచేశారని గుర్తుచేశారు. వైసీపీ అభ్యర్థులను ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తోందని అంబటి మండిపడ్డారు. నామినేషన్లకు అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇదే ప్రభుత్వం శాశ్వతంగా ఉండదని, పోలీసుల తీరు సరికాదని హెచ్చరించారు. రక్షించాల్సిన వారే భక్షించేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే రవికుమార్‌ను విడుదల చేసి, స్వేచ్ఛగా పోటీ చేసే అవకాశం కల్పించాలని, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి ఒక రాక్షస క్రీడ..
ఏపీలో జంగిల్ రాజ్ నడుస్తోంది: జగన్

అమరావతి: రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిపై పుంగనూరులో దాడి జరిగిందంటూ ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటువంటి దాడులను ప్రోత్సహిస్తూ పాలిస్తున్నారని ఆయన మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేసేందుకు వెళుతున్న వైసీపీ అభ్యర్థులను, నాయకులను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 'జంగిల్ రాజ్' నడుస్తోందని, చంద్రబాబుకు హింస కొత్తేమీ కాదని జగన్ విమర్శించారు. పార్టీ లోక్‌సభాపక్ష నేతకు కూడా రక్షణ కల్పించలేని దుస్థితి నెలకొందన్నారు. ఓటమి భయంతోనే అధికార కూటమి దాడులకు దిగుతోందని, స్వేచ్ఛగా ఎన్నికలు జరిపే ఉద్దేశం వారికి లేదని ఆరోపించారు. కేంద్ర బలగాల పర్యవేక్షణలోనే ఎన్నికలు సజావుగా సాధ్యమవుతాయని జగన్ స్పష్టం చేశారు. మరోవైపు, మిథున్ రెడ్డితో జగన్ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. పుంగనూరులో మిథున్ రెడ్డి కాన్వాయ్‌ను టీడీపీ కార్యకర్తలు అడ్డుకుని రాళ్లు, కర్రలతో దాడికి పాల్పడ్డారని వైసీపీ వర్గాలు తెలిపా

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెళ్లి

దేవీ నవరాత్రుల వేళ జాలిగం రాకేష్‌కు ఆహ్వానం..

ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్ష

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) : దేవీ నవరాత్రుల పవిత్ర సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జాలిగం రాకేష్‌ను ఆహ్వానించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.ప్రజాసేవలో నిరంతరం ముందుకు సాగుతూ, ప్రజల ఆదరాభిమానాలతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జాలిగం రాకేష్‌ను ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో దేవీ నవరాత్రుల వేడుకలను నిర్వహిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. జై మాతా దీ! అంటూ అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.జాలిగం రాకేష్తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం.

లాటరీ విధానంలో పారదర్శకంగా కల్లూరు 2బి బార్ కేటాయింపు... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఒక బార్ కేటాయింపు కోసం మొత్తం 325 దరఖాస్తులు

వీడియో రికార్డింగ్ మధ్య పారదర్శకంగా డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహణ

లాటరీలో చుంచుపల్లికి చెందిన చావా తరుణ్‌కు బార్ కేటాయింపు

కలెక్టరేట్‌లో లాటరీ ద్వారా బార్ కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం, అక్టోబర్- 16: లోకల్ గైడ్: ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒక 2బి బార్ కేటాయింపు ప్రక్రియను లాటరీ విధానంలో పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బార్ కేటాయింపు కోసం డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒక 2బి బార్ కేటాయింపు కోసం మొత్తం 325 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. లాటరీ ప్రక్రియలో భాగంగా ప్రతి దరఖాస్తుదారుకు కేటాయించిన టోకెన్ నంబర్‌ను నాణెంపై ప్రదర్శించి, ఆ నాణేలను ఒక స్టీల్ బాక్స్ లో ఉంచారు. అనంతరం బాక్స్ లో నుంచి ఒక నాణేన్ని తీసి విజేతను ఎంపిక చేశారు.లాటరీ ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించామని ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రతి దశను వీడియో రికార్డింగ్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తుదారులకు సమాన అవకాశాలు కల్పించే విధంగా నిబంధనల ప్రకారం డ్రా నిర్వహించామని, ఈ లాటరీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లికి చెందిన చావా తరుణ్ (తండ్రి: శ్రీనివాస్ రావు)కు డ్రా వచ్చిందని ఈ విధంగా లాటరీ ద్వారా బార్ కేటాయింపు ప్రక్రియను నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి. జానయ్య, ఎక్సైజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాలిగం రాకేష్‌కు ఖైరతాబాద్ గణపతి ఆశీస్సులు

11 రోజుల పాటు గణపతి ఒడిలో ఉన్న రుద్రాక్ష మాల,

స్వామివారి ఫోటో ఫ్రేమ్ అందజేసిన చైర్మన్ రాజ్‌కుమార్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) : ఖైరతాబాద్ గణపతి చైర్మన్ రాజ్‌కుమార్ బీఆర్ఎస్ నాయకుడు, జీడిమెట్ల డిపో టీజీఎస్ఆర్టీసీ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన జాలిగం రాకేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ గణపతి వద్ద 11 రోజుల పాటు స్వామివారి ఒడిలో ఉంచిన పవిత్ర రుద్రాక్ష మాలతో పాటు గణనాథుని ఫోటో ఫ్రేమ్‌ను రాకేష్‌కు అందజేశారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఖైరతాబాద్ మహాగణపతి ఆశీస్సులు జాలిగం రాకేష్‌పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆయన ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ఖైరతాబాద్ మహాగణపతి సన్నిధిలో 11 రోజుల పాటు పూజలందుకున్న రుద్రాక్ష మాలను అందుకోవడం ఎంతో ప్రత్యేకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గణనాథుని ఆశీస్సులతో చేపట్టే ప్రతి కార్యంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

అక్టోబర్ 18న బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు ఉచిత వైద్య శిబిరం..

ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్, కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నర్రా రాఘవరెడ్డి స్మారక ప్రజా వైద్యశాల మరియు ఎంవిఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు 2026 అక్టోబర్ 18 మూడో ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పీ నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జబ్బులు ఉన్నవారు 2, 3 రోజులకు ముందే టెస్టులు చేసుకుని, ప్రస్తుతం వాడే మందులు డాక్టర్ రాసిన స్లిప్పులు , పరీక్ష రిపోర్టులు తీసుకొని రావాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ గోపాలం శేవన్నారాయణ పాల్గొంటారు. ఇంటర్, డిగ్రీ తోపాటు పై చదువులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు, నిరుద్యోగులకు మా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్, కరాటే శిక్షణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్ నేర్చుకోవాలన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.స్థలం: ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం,బస్టాండ్ రోడ్, నల్లగొండ.ఇంకా ఇతర వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 9490098311, 9959342190, 9912249494 సంప్రదించగలరని కోరుతున్నాం.

పించనిపించడి సారు.. సాయం చేయండి సారు...

అర్హత ఉన్న ప్రభుత్వ ఆదరణ కరువు..

సదరం 50 శాతం మించి ఉన్న సర్కారు సాయం సున్నా..

పూట గడవక బుక్కెడు బువ్వ కోసం ప్రక్క గ్రామాలలో బిక్షాటన చేస్తున్న దివ్యాంగుడు..

లోకల్ గైడ్ న్యూస్ 16 కొండుర్గ్ : దిక్కు లేని నిరుపేద దివ్యాంగుడు బుక్కెడు బువ్వ కోసం, ప్రతి దినం దీనంగా దిగులు పడుతూ ప్రక్క గ్రామాలలో బిక్షాటన చేస్తు కాలం వెళ్లదీస్తున్న పరిస్థితి చాలా బాధను కలిగిస్తోంది వివరాలలోకి వెళితే రంగారెడ్డి జిల్లా కొండుర్గ్ మండలంలోని బైరంపల్లి గ్రామానికి గ్రామానికి చెందిన మంగళి నర్సింలు తన కన్నా తల్లి తప్ప ఎవ్వరు లేని నిరు పేద గడచిన 10 సంవత్సరాల క్రితం ఇంటి పెద్ద గా సంసారం మొత్తం ఆయనే చక్కదిద్దే వాడు గత ఐదుసంవత్సరాల క్రితం షాద్ నగర్ ప్రాంతంలో జరిగిన రోడ్.ప్రమాదంలో తలకు తీవ్ర మైన గాయం కావటం వల్ల తన శరీరంలో ఒక ప్రక్క పక్షవాతానికి గురై శాశ్వత వికలాంగత్వం ఏర్పడినది అతని అవిటి తన్నాన్ని చూసి అతని భార్య.తన ఇద్దరు పిల్లలతో పుట్టింటికి వెళ్ళిపోయి ఒంటరిని చేసింది తన తండ్రి గడిచిన 6 సంవత్సరాల క్రితం రోడ్ ప్రమాదంలో మరణించాడు తదనంతరం కుటుంబ బాధ్యతలను.తన్న.తమ్ముడు యాదగిరి చూస్తుండగా గడచిన రెండు సంవత్సరాల క్రితం గ్రామానికి సమీప వ్యవసాయం బావిలో తెల్లవారే సరికి శవమై మరింత బాధను కలిగించాడు ఒక్కప్పుడు బాగానే ఉన్న నేడు మాత్రం తన కన్నా తల్లి తప్ప ఎవ్వరు లేని అనాథ తనకు ప్రభుత్వం సదరం పించను అర్హత 50శాతం మించిన పత్రం ఏడాది క్రితం అందించిన ఇప్పటి వరకు కూడా తనకు పించను మంజూరి కాలేదని జీవితం భారంగా మారిందని.అమ్మకు భారం కాకుండా సొంత ఊర్లో ప్రక్క గ్రామాల్లో బిక్షాటన చేస్తూ కాలం వెళ్ళ దీస్తున్నానని ప్రభుత్వం మా లాంటి నిరుపెద్దలకు జీవిత బరోసాకు ప్రత్యేక పథకాలను మంజూరు చేస్తూ వికలాంగుల పించను మంజూరి చేసి రక్షించాలని కోరుతున్నాడు ....

నూతన వధూవరులకు కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమల రావు ఆశీస్సులు!

మర్రి శ్రీకాంత్--చందుప్రియ దంపతులకు శుభాకాంక్షలు..

బంధుమిత్రులతో ఆప్యాయంగా ముచ్చటించిన తిరుమల రావు

కారేపల్లి, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్): గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన మర్రి ఆనందరావు--భాగ్యమ్మ దంపతుల కుమారుడు మర్రి శ్రీకాంత్, చందుప్రియల వివాహ వేడుకకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుడిపూడి తిరుమల రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆప్యాయంగా ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలో పాల్గొన్న గుడిపూడి తిరుమల రావు నూతన దంపతులకు ఆశీస్సులు అందజేయడంతో పాటు, అక్కడికి వచ్చిన బంధుమిత్రులతో ఆప్యాయంగా ముచ్చటించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ వివాహ వేడుకలో సందడి చేశారు. నూతన జీవితంలోకి అడుగుపెట్టిన శ్రీకాంత్--చందుప్రియలు పరస్పర ప్రేమానురాగాలతో, ఐకమత్యంతో జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ ఆశీర్వాద కార్యక్రమంలో గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు, హనుమకొండ రమేష్, జక్కుల కుమార్, అడ్డగోడ రమేష్, హనుమకొండ నరేష్, సపావత్ అప్పయ్య తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎల్‌నినో గండం.. రైతాంగానికి రక్షణేది? ప్రజలకు భరోసా ఏది

ప్రభుత్వాలు ముందస్తు చర్యలు చేపట్టాలి..

నిత్యావసర ధరలను కట్టడి చేయాలి: భూక్యా శివ నాయక్ డిమాండ్

కారేపల్లి, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్): ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగానికి, సామాన్య ప్రజలకు నష్టం కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఖమ్మం జిల్లా నాయకుడు భూక్యా శివ నాయక్ డిమాండ్ చేశారు. వాతావరణ మార్పుల కారణంగా వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకోవడం వంటి పరిస్థితులు ఏర్పడితే రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలు సక్రమంగా కురవకపోతే సాగునీటి కొరత ఏర్పడి పంటల దిగుబడులు తగ్గడంతో పాటు రైతులపై పెట్టుబడి భారం పెరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక రూపొందించాలని కోరారు. రైతులకు వాతావరణ పరిస్థితులపై ముందస్తు సమాచారం అందించి, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగుపై శాస్త్రీయ సలహాలు ఇవ్వాలని సూచించారు. పంట నష్టాలకు గురైన రైతులను గుర్తించి నిబంధనల ప్రకారం పరిహారం, పంటల బీమా ప్రయోజనాలు అందించాలని భూక్యా శివ నాయక్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు వ్యవసాయ ఉత్పత్తుల సరఫరాలో అంతరాయాలు ఏర్పడి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగితే పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతుందని అన్నారు. ఉల్లి, పప్పులు, వంటనూనెలు, చక్కెర తదితర నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షించాలని, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతను అరికట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించి, పేద కుటుంబాలకు ఆహార భద్రతను బలోపేతం చేయాలని కోరారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని రైతులు, పేద ప్రజలు ఒంటరిగా ఎదుర్కొనే పరిస్థితి రాకుండా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతుల సంక్షేమం, ప్రజల జీవనోపాధి, నిత్యావసర ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే కార్యాచరణ చేపట్టి ప్రజలకు భరోసా కల్పించాలని భూక్యా శివ నాయక్ డిమాండ్ చేశారు.

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించాలి



లోకల్ గైడ్ అక్టోబర్ 16 మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలను ఉపసంహరించుకోవాలి నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విపరీతంగా అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు కురవి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రకరకాల కారణాలతో నిత్యవసర వస్తువుల ధరలు కేవలం రెండు నెలల పరిధిలోని 13 శాతం పెరగడం మునుపెన్నడూ లేదని, ఈ ధరలు ఇంకా పైపైకే పోతున్నయని,దీనికి తోడు పండుగ స్పెషల్ అనే పేరుతో ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెంచారని, దీనితో పేద, మధ్యతరగతి ప్రజలు విలవిల లాడిపోతున్నారని అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరించడం ప్రభుత్వాల చేతకానితనానికి నిదర్శనమని ,ఎల్ నినో ప్రభావం చూపించి భవిష్యత్తులో ధరలు విపరీతంగా పెంచే అవకాశం ఉన్నందున బ్లాక్ మార్కెట్లో భారీ ఎత్తున ఉన్న నిల్వలను ఉశీచి కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచాలని వారిపై ఉక్కు పాదం మోపి ధరల నియంత్రణపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలను ఉపసంహరించుకోవాలి విద్యుత్ కొనుగోలు వ్యయాలు, ఆదాయా లోటు సాకుతో సామాన్య ప్రజలపై 5420 కోట్ల భారాన్ని మోపడం తగదని, నవంబర్ నుండి యూనిట్ కి 30 పైసలు, డిసెంబర్ నుండి 50 పైసలు చొప్పున వసూలు చేయాలని నిర్ణయించడం మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా సామాన్యులపై మోయలేని భారం వేయడమేనని, ఈ భారాన్ని వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కన్వీనర్ బుడమ వెంకన్న,మండల సహాయ కార్యదర్శి కార్యదర్శి బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య కలగూర నాగరాజు, నిలిగొండ నాగేశ్వరరావు కాట్యాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

16వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం

-- రాహుల్ నగర్ కాలనీలో నూతన సీసీ రోడ్డుకు శంకుస్థాపన



లోకల్ గైడ్ అక్టోబర్ 16 మహబూబాబాద్ : మహబూబాబాద్ పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ , మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ . మహబూబాబాద్ పట్టణంలోని 16వ వార్డు రాహుల్ నగర్ కాలనీలో రూ.8 లక్షల వ్యయంతో, 180 మీటర్ల పొడవున నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహబూబాబాద్ పట్టణంలోని మొత్తం 36 వార్డులను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, రహదారులు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని స్పష్టం చేశారు.

త్వరలోనే బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులు పూర్తి

జామాండ్లపెల్లి సమీపంలో మహిళామణులకు, ఆడపడుచులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేశామని తెలిపారు. త్వరలోనే ఈ పనులను ప్రారంభించి, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. బతుకమ్మ పండుగ సమయంలో మహిళలు సంతోషంగా, సౌకర్యవంతంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించుకునేలా అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. పట్టణ అభివృద్ధే లక్ష్యంగా!

మహబూబాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ తెలిపారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మార్గదర్శకత్వం వహిస్తూ, తమను ప్రోత్సహిస్తున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రతి వార్డులో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తూ, మహబూబాబాద్ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో వైస్ చైర్మన్ సువర్ణపు సోమయ్య, స్థానిక వార్డు కౌన్సిలర్, బానోతు పద్మ సీతారాం నాయక్, ణజు ఉపేందర్, పలు వార్డుల కౌన్సిలర్లు, బొల్లు రాజు నిమ్మల శ్రీనివాస్ మాధవి, సాల్వాయి దిలీప్, అంబాల శివకుమార్, బానోత్ బాబు, గాడిపెల్లి లావణ్య చరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు ఎడ్ల రమేష్, గోనశ్యాం, తోట సుభాష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, స్థానిక వార్డు నాయకులు సురేష్, మాజీ కౌన్సిలర్ రాజు, సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

పద్మాజివాడి గ్రామంలో ఘనంగా బతుకమ్మ పండుగ. బతుకుతో ముడిపడిన పండుగ బతుకమ్మ పండుగ

లోకల్ గైడ్ (16అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ పద్మాజివాడి గ్రామంలో ఘనంగా బతుకమ్మ పండుగ గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా ఆడపడుచులందరూ పేర్చి పండుగ బతుకమ్మ పండుగ. ఈ సందర్భంగా చిన్నారి చాకలి హరిని మాట్లాడుతూ తంగేడు. గునుగు. చామంతి. వంటి లభించే పూలతో. బతుకమ్మను పేర్చడం ఈ పండుగలోనే ప్రత్యేకత. ప్రకృతిలోని సాజంగా లభించే పూలకు ప్రాధాన్యమివ్వడం ద్వారా మనుషులు తమ చుట్టూ ఉన్న పర్యావరణంతో ఎంతో సన్నిహితంగా ఉండేవారో . సంప్రదాయం గుర్తుచేస్తుంది. చెరువులు కుంటలు పంట పొలాలు. గ్రామీణ జీవనంతో ముడిపడిన బతుకమ్మ. ఎంగిలిపూల బతుకమ్మగా మొదలై. సద్దుల బతుకమ్మ సంబరాంగ ముగిసే తొమ్మిది రోజుల వైభవం మన సంస్కృతిని చాటి మన బతుకమ్మ పండుగ. చిన్నపెద్ద ఆటపాటలతో ఊరువాడ మారుమోగుతుంది. మహిళాలు ఒక్క దగ్గర చేరి పాటలు పాడడం ఆడడం మహిళలు తమ ఆనందాన్ని కాదు బాధలు ఆశలు ఆకాంక్షలను కూడా పంచుకుంటారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు ఆత్మీయతకు ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పూలను పూజిస్తే ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని నింపుతుందని తెలిపారు చిన్నారులు మహిళలందరూ కుటుంబ సభ్యులకు కలిసి బతుకమ్మ పండుగను సంతోషముగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి:

లింగంపల్లి గ్రామ ప్రజల వినతి



లోకల్ గైడ్ 16అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి : సదాశివనగర్: కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహించి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామ ప్రజలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.అర్హులైన పేద, ఇల్లు లేని కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, దరఖాస్తుదారుల అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, రాజకీయ లేదా వ్యక్తిగత ప్రభావాలకు తావు లేకుండా ఎంపిక చేపట్టాలని కోరారు. అర్హులైన వారికి అన్యాయం జరగకుండా లబ్ధిదారుల జాబితాను పునఃపరిశీలించి, ఫిర్యాదులపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పసుపు రాజు,వడ్ల శ్రీనివాస్, అమృత రాజేందర్, చిన్నబీర రవికుమార్, వంగరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి లింగెస్వి

నీరుకుల్ల గ్రామంలో ఘనంగా చండీ హోమం

పెద్దపెల్లి జిల్లా అక్టోబర్ 16 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్లా గ్రామంలో చండీ హోమం జరిపించడం జరిగింది.గ్రామ ప్రజల సుఖశాంతులు, ప్రకృతి విపత్తుల నుంచి రక్షణ కోసం ప్రత్యేక పూజలు నీరుకుళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో, ట్రెండింగ్ యూత్ సహకారంతో దుర్గామాత ఆలయం వద్ద చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, ఎలినో ప్రభావం నుంచి గ్రామ ప్రజలు త్వరగా బయటపడాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా చండీ హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సంక్షేమం, సుఖశాంతులు, ఆరోగ్యం కోసం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ఉండాలని, అమ్మవారి కృపతో గ్రామానికి మంచి జరగాలని ఆకాంక్షించారు.ఈ చండీ హోమం విజయవంతం కావడానికి సహకరించిన ట్రెండింగ్ యూత్ సభ్యులందరికీ, గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ కాంపెల్లి సతీష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సామాజిక మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల పరిష్కారం

సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి

లోకల్ గైడ్ అక్టోబర్ 16 మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి మహబూబాబాద్ సమాజంలో తలెత్తే చిన్నపాటి తగాదాలను కోర్టుల దాకా తీసుకురాకుండా సామాజిక మధ్యవర్తిత్వ కేంద్రాల ద్వారా పరిష్కరించుకోవాలని, ఈ విషయంలో రెవిన్యూ మరియు పోలీస్ శాఖలు కీలక పాత్ర పోషించాలని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే మురళి మోహన్ ఆదేశాల మేరకు శుక్రవారం న్యాయమూర్తి సామాజిక మధ్యవర్తుల తో సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా శిక్షణ పొందిన సామాజిక మధ్యవర్తులు సమాజంలో శాంతియుత వాతావరణాన్ని పెంపొందించడానికి మరియు సామాజిక వర్గాల లో తలెత్తే చిన్నపాటి వివాదాలను అక్కడికక్కడే సామరస్యంగా పరిష్కరించడానికి ఈ మధ్యవర్తిత్వ కేంద్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఈసరికే మహబూబాబాద్ పట్టణం మరియు గార్లలలో ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు పనిచేస్తున్నాయని అన్నారు. గార్ల మహబూబాబాద్ లకు సంబంధించిన పోలీసు మరియు రెవెన్యూ శాఖల అధికారులు వారి కార్యాలయాలకు వచ్చే చిన్న చిన్న వివాదాలను ఆయా కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లకు పంపించటం ద్వారా వివాదాలను పరిష్కరించడానికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో సేవలు అన్ని ఉచితమే అని ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని న్యాయమూర్తి పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో గార్ల మండల సమన్వయకర్తలు గిన్నారపు మురళితారకరామారావు, చీమల అనిత లతో పాటు వివిధ మండలాల కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల సమన్వయకర్తలు, ప్రతినిధులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంటలు కాపాడేందుకే ఎస్సారెస్పీ నీటి విడుదల

ప్రభుత్వాన్ని ఒప్పించి సాగునీరు అందిస్తున్నాం

రైతుల ప్రయోజనాలే ముఖ్యం

ప్రతిపక్షాలది అనవసర రాద్ధాంతం

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 16 (లోకల్ గైడ్) : పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు డి-83, డి-86 ప్రధాన కాల్వల ద్వారా సరఫరా అవుతున్న సాగునీటిని పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి ప్రధాన కాలువ వద్ద స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుకాల్వల ద్వారా నీటి సరఫరా తీరును పరిశీలించి, పంటలకు చివరి తడులు అందించాల్సిన ప్రస్తుత పరిస్థితులపై ప్రభుత్వ విప్ విజయరమణ రావు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రస్తుత పరిస్థితుల్లో పంటలకు నీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని సంప్రదించి ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదలకు అంగీకారం పొందినట్లు వివరించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ రైతుల అవసరాలకు ప్రాధాన్యం ఇచ్చి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చొరవ చూపిందన్నారు. రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని, వారి పంటలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు స్పష్టం చేశారు. సాగునీటి విషయంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, ఆ దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మరోవైపు, సాగునీటి అంశంపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. రైతులకు నీరు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను గుర్తించాలని సూచించారు. రైతుల సంక్షేమం, పంటల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రభుత్వ విప్ విజయరమణ రావు పేర్కొన్నారు.

కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులు పంపిణీ

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

ఎల్ నినో ప్రభావంతో సాగునీటి కొరత

రైతన్నలు అందరూ సహకరించాలి



పెద్దపల్లి జిల్లా అక్టోబర్16 (లోకల్ గైడ్) : రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్. కె గార్డెన్స్ లో పెద్దపల్లి పట్టణ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది లబ్ధిదారులకు రూ.63,07,308/- విలువైన కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో క్రమం తప్పకుండా కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో సాగునీటి కొరత ఏర్పడిందని రైతులందరూ గమనించాలని రైతన్నలందరూ ఆరు తడి పంటల పట్ల దృష్టి సారించాలని కోరారు. ఈ సీజన్లో రైతుల పంట పొలాలకు సాగునీరు అందించడం కోసం జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పంట పొలాలకు సాగునీరు అందించడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పెంపు, రూ. 500 లకె గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు, ఉచిత సన్న బియ్యం పంపిణీ తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. రైతన్నలు వరి సాగు కాకుండా ఇతర పంటలు వేసుకోవాలని ఆ పంటలను ప్రభుత్వం తరుపున కొనుగోలు చేసే బాధ్యత తనదే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, తహసీల్దార్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు,మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుకు రక్షణ కవచం పారదర్శకతే!

73.39 లక్షల ఓటర్లపై సమగ్ర పరిశీలన అవసరం..

అర్హుల పేర్లు తొలగకుండా నిష్పక్షపాత ధ్రువీకరణ జరగాలి

ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది. అనర్హుల పేర్లను తొలగించడం ఎంత అవసరమో, అర్హులైన పౌరుల పేర్లు పొరపాటున తొలగిపోకుండా చూడటం అంతకంటే ముఖ్యం. ఈ రెండింటి మధ్య సమతుల్యత ఉన్నప్పుడే ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. ఓటరు జాబితా సవరణను కేవలం పరిపాలనా కార్యక్రమంగా చూడలేం. అది పౌరుల రాజ్యాంగ హక్కుతో ముడిపడిన కీలక బాధ్యత. తెలంగాణలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియ ఈ బాధ్యత ప్రాధాన్యాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. అక్టోబర్ 14 నాటికి అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం, ూణాణ విభాగంలో 73,39,235 మంది ఓటర్లు ఉన్నట్లు సమాచారం. వీరిలో 45,18,963 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారినవారు, 11,25,546 మంది అర్హతను నిర్ధారించలేని లేదా గుర్తించలేని వారు, 9,22,229 మంది మరణించినవారు, 6,70,203 మంది డూప్లికేట్ ఓటర్లుగా వర్గీకరించారు. ఈ సంఖ్యలు ధ్రువీకరణ ప్రక్రియ ఎంత విస్తృతంగా సాగాల్సి ఉందో తెలియజేస్తున్నాయి. అయితే ఈ వర్గాల్లో ఉన్న ప్రతి ఒక్కరి పేరునూ తొలగించాల్సిందేనని భావించడం సరికాదు. క్షేత్రస్థాయి పరిశీలన, అందుబాటులో ఉన్న ఆధారాలు, నిబంధనల ప్రకారమే తుది నిర్ణయాలు తీసుకోవాలి. ూ×=కు ముందు రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, ఆగస్టు 17న విడుదలైన ముసాయిదా జాబితాలో 2,64,87,213 మంది ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ రెండు సంఖ్యల మధ్య సుమారు 73.39 లక్షల వ్యత్యాసం ఉంది. ఇంతటి మార్పునకు దారితీసిన కారణాలను ఎన్నికల యంత్రాంగం స్పష్టంగా వివరించాలి. ఎంతమంది మరణించినట్లు నిర్ధారించారు? ఎంతమంది శాశ్వతంగా వలస వెళ్లారు? ఎంతమంది వివరాలను ధ్రువీకరించాల్సి ఉంది? అర్హులైనప్పటికీ విచారణకు హాజరుకాలేకపోయినవారు ఎంతమంది? ఈ ప్రశ్నలకు వర్గాలవారీగా గణాంకాలతో సమాధానాలు ఇచ్చినప్పుడే ప్రజల్లో ఉన్న సందేహాలు తొలగుతాయి. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, విచారణ కేసులను త్వరగా పరిష్కరించాలని ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించినట్లు నివేదికలు వెల్లడించాయి. గడువులోగా దరఖాస్తులను పరిష్కరించడం అవసరమే. అయితే వేగం పేరుతో ధ్రువీకరణ నాణ్యత దెబ్బతినకూడదు. అక్టోబర్ 14 నాటికి 6,70,299 మంది ఓటర్లు విచారణకు హాజరుకాలేదని, వారిలో 15,281 మంది తిరిగి నిర్ణయించిన తేదీకి కూడా రాలేదని వెలువడిన వివరాలు పరిశీలనకు అర్హమైనవి. గైర్హాజరును నిర్లక్ష్యంగా పరిగణించడం తగదు. నోటీసులు అందకపోవడం, చిరునామాలు మారడం, అనారోగ్యం, ఉపాధి కోసం వలస వెళ్లడం వంటి కారణాలుండవచ్చు. అందువల్ల ప్రతి కేసును ఒకే విధంగా చూడకుండా, వాస్తవ పరిస్థితులను పరిశీలించాలి.ముషీరాబాద్‌లో 30 మంది ఓటర్ల పేర్ల తొలగింపునకు సంబంధించిన ఫారం-7 దరఖాస్తులపై తలెత్తిన వివాదం ఈ ప్రక్రియలో అప్రమత్తత ఎంత అవసరమో తెలియజేస్తోంది. దరఖాస్తుల సమర్పణకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న బూత్ లెవల్ ఏజెంట్‌పై చిక్కడపల్లి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదైనంత మాత్రాన ఆరోపణలు రుజువైనట్లు కాదు. దర్యాప్తులోనే వాస్తవాలు తేలాలి. అదే సమయంలో ఓటర్ల పేర్ల తొలగింపునకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను కూడా తేలికగా తీసుకోరాదు. ఆధారాల ఆధారంగా బాధ్యుల పాత్రను నిర్ధారించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఫారం-7 దరఖాస్తుల పరిశీలనలో ఎన్నికల అధికారులు స్పష్టమైన ప్రమాణాలను పాటించాలి. ఒకరి పేరు తొలగించాలని దరఖాస్తు అందిన వెంటనే ఆ పేరును జాబితా నుంచి తొలగించకూడదు. ముందుగా క్షేత్రస్థాయిలో వివరాలను ధ్రువీకరించాలి. నిబంధనల ప్రకారం సంబంధిత ఓటరుకు నోటీసు ఇచ్చి, తన వాదన వినిపించుకునే అవకాశం కల్పించాలి. దరఖాస్తును ఆమోదించినా, తిరస్కరించినా అందుకు గల కారణాలను నమోదు చేయాలి. తప్పుడు సమాచారం సమర్పించినట్లు ఆధారాలతో నిర్ధారణ అయినప్పుడే సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు చేపట్టాలి. ఓటరు జాబితాలో పేరు లేకపోయిన అర్హులు తిరిగి నమోదు కోసం ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశంపై విస్తృతంగా అవగాహన కల్పించాలి. అక్టోబర్ 15, 16 తేదీల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో, వాటి వివరాలను ఎన్నికల అధికారులు అధికారికంగా వెల్లడించి ప్రజలకు చేరవేయాలి. పేర్లు గల్లంతైనవారు, నోటీసులు అందుకున్నవారు, తమ వివరాల్లో తప్పులు గుర్తించినవారు సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించాలి. దరఖాస్తుల గడువులు, విచారణ తేదీలు, తుది జాబితా ప్రచురణ వంటి అంశాలపై స్పష్టమైన సమాచారాన్ని అందించడం యంత్రాంగం బాధ్యత. ఈ మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని పరిష్కరించారు? ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? ఎన్ని తిరస్కరించారు? తిరస్కరణకు ప్రధాన కారణాలేమిటి? ూణాణ విభాగాల్లో ఎంతమంది వివరాలను తిరిగి ధ్రువీకరించారు? ఎంతమంది పేర్ల తొలగింపునకు నిర్ణయం తీసుకున్నారు? వ్యక్తిగత గోప్యతకు భంగం కలగకుండా ఈ వివరాలను నియోజకవర్గాలవారీగా వెల్లడించాలి. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్దిష్ట గడువులు నిర్ణయించడంతోపాటు, నిర్ణయాలపై అప్పీలు చేసుకునే అవకాశాలనూ ప్రజలకు తెలియజేయాలి. రాజకీయ పార్టీల నుంచి వచ్చే అభ్యంతరాలను కూడా ఆధారాల ప్రాతిపదికన పరిశీలించాలి. ఓటరు జాబితాలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వచ్చినప్పుడు, ఎన్నికల యంత్రాంగం గణాంకాలు, అనుసరించిన విధానం, ధ్రువీకరణ వివరాలను ప్రజల ముందుంచాలి. అదే సమయంలో రాజకీయ ఆరోపణలను నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించరాదు. విచారణలో తేలిన అంశాలు, అధికారికంగా నిర్ధారించిన గణాంకాలు, రాజకీయ పార్టీల వాదనలు వేర్వేరుగా ప్రజలకు తెలియాలి. ఓటరు జాబితా కచ్చితత్వానికి కొలమానం పేర్ల తొలగింపు సంఖ్య మాత్రమే కాదు. అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడగలిగామా లేదా అన్నదీ అంతే ముఖ్యం. పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్న ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా అనే అంశాన్ని పర్యవేక్షించాలి. ఎన్ని కేసులు పరిష్కరించారన్నదానితోపాటు, ఎన్ని నిర్ణయాలు నిబంధనల ప్రకారం, నిష్పక్షపాతంగా తీసుకున్నారన్నది కూడా పనితీరుకు ప్రామాణికం కావాలి.ప్రజాస్వామ్యంలో ఓటు కేవలం ఒక గుర్తు కాదు.. అది పౌరుడి గొంతుక, పాలనలో భాగస్వామ్యానికి ప్రతీక. ఆ గొంతు వినిపించే హక్కును కాపాడటం ఎన్నికల యంత్రాంగం ప్రథమ కర్తవ్యం. అనర్హుల పేర్లను తొలగించే క్రమంలో అర్హుల హక్కులకు భంగం కలగకూడదు. గణాంకాల్లో స్పష్టత, ఆధారాలతో కూడిన విచారణ, ప్రజలకు సకాలంలో సమాచారం, సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కారం.. ఇవే ఓటరు జాబితా సవరణకు నిజమైన రక్షణ కవచాలు కావాలి.

వసం రామకృష్ణ,
మేడ్చల్ జిల్లా ప్రతినిధి,లోకల్ గైడ్.

పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులు సత్వరమే మంజూరు చేయాలి

టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

జిల్లా కలెక్టర్ కు టి జె ఎఫ్ జర్నలిస్టుల బృందం వినతి

ఖమ్మం అక్టోబర్ 16: లోకల్ గైడ్ : ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు రెండవ విడత లో విడుదల కావలసిన అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డిమాండ్ చేశారు. ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను టి జే ఎఫ్ జర్నలిస్టుల బృందం శుక్రవారం కలిసి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న పెద్ద పత్రికలు, మీడియం, చిన్న పత్రికలు, అదేవిధంగా కేబుల్ చానల్స్, డెస్క్ జర్నలిస్టులకు మంజూరు కావాల్సిన అక్రిడేషన్ కార్డులను సకాలంలో ఇవ్వకుండా ఐ అండ్ పి ఆర్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, అక్రిడేషన్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసిన కూడా ఇంతవరకు కార్డులు ఇవ్వకుండా జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దాదాపు జిల్లాలో 290 కి పైగా అక్రిడేషన్ కార్డులు ఇంకా మంజూరు కావాల్సి ఉందని, అనేక ఆటంకాలు సృష్టిస్తూ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ.. పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని అక్కడే ఉన్న డిపిఆర్ఓ గౌస్ పాషా ను ఆదేశించారు. కాలయాపన చేయకుండా సకాలంలో అక్రిడేషన్లు ఇవ్వాలని, కేబుల్, డెస్క్ జర్నలిస్టులకు, అదేవిధంగా బిగ్ పేపర్లకు, మీడియం, స్మాల్ పేపర్లలో ఇంకా పెండింగ్ లో ఉన్న వారందరికీ తక్షణమే అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మందుల ఉపేందర్, ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, మందటి వెంకటరమణ, అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఫోటోగ్రాఫర్ రాజు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి,ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు,పానకాలరావు, ప్రభాకర్ రెడ్డి,జీవన్ రెడ్డి, పులి శ్రీను ,రేపాక యాదగిరి, నగర కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు యలమందుల జగదీష్, కరీష అశోక్, జిల్లా నాయకులు మోహన్, కె.వి, సాయి, కళ్యాణ్, నాగరాజు, తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ , ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, కూరపాటి నరేష్ ,మహిళ ప్రతినిధులు రోజా, మాధవి, కిరణ్మయి, రవి, పెంటి వెంకటేశ్వర్లు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ.

పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 16 (లోకల్ గైడ్): దుర్గా మాతా దయవల్ల నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అమ్మవారిని వేడుకున్నారు. మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సుభాష్ నగర్ లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఆరవ వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతులతో ఘనంగా జరుపుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆరవ వార్డు మహిళలు సమస్యలను ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకువెళ్లగా, పరిష్కారం చేయాలని వార్డు కౌన్సిలర్ సాయి కిరణ్ యాదవ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత దుగ్యాల సంతోష్ రావు, రాకేష్ రెడ్డి, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్, తొర్రి కొండ ప్రభాకర్, మాజీ వార్డు సభ్యులు అమిరి శెట్టి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు గాదాసు రవీందర్, బిజెపి నేత కందునూరి కుమార్, తోపాటు ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు న్యాతరి శ్యాంసుందర్, మామిడిపల్లి శ్రీకాంత్, న్యాతరి దేవేందర్ కుమార్, ఆరేపల్లి కిరణ్, ఆరెపల్లి హేమన్ రాజు, న్యాతరి దుర్గయ్య, నిర్వాహకులు ఆరేపల్లి రాకేష్ తోపాటు, ఆరవ వార్డు మహిళలు లలిత తదితరులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

తెల్ల రక్త కణాలను అందజేసిన ఆల్ ఇండియా యువజన విభాగం జిల్లా కార్యదర్శి ముదాంప్రవీణ్

సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు



లోకల్ గైడ్ (16అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న అర్పపల్లి పూజ (21) కు ఓ పాజిటివ్ తెల్ల రక్త కణాలు అవసరం కావడంతో కామారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన ఆల్ ఇండియా యువజన విభాగం జిల్లా కార్యదర్శి ముదాం ప్రవీణ్ కు తెలియజేయగానే వెంటనే స్పందించి సకాలంలో తెల్ల రక్త కణాలను అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధితో బాధపడే బాధితులకు సకాలంలో తెల్ల రక్త కణాలను అందజేయాలని, రక్తదాతలు ముందుకు వస్తేనే సకాలంలో అందజేసే అవకాశం ఉంటుందని అన్నారు 100 మంది రక్త దాతలలో 10 నుండి 20 శాతం మందికి మాత్రమే తెల్ల రక్త కణాలను అందజేసే అవకాశం ఉంటుందని దీనికి సుమారు ఒక గంట సమయం పడుతుందని తెలియజేశారు. ఆరోగ్యవంతమైన వ్యక్తులు ప్రతి 15 రోజులకు ఒకసారి తెల్ల రక్త కణాలను ఆపదలో ఉన్నవారికి అందజేయవచ్చునని దీని వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని ఈ విషయాన్ని అవగాహన చేసుకుని తెల్ల రక్త కణాలను అందజేయడానికి రక్తదాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మానవత్వాన్ని చాటి ఆదర్శంగా నిలిచిన రక్తదాత ముదాం ప్రవీణ్ కు అభినందనలను తెలియజేయడం జరిగింది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రాంరెడ్డి

స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని...

పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊరట...

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో దాదాపు 16 వేల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు...

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్16(లోకల్ గైడ్ న్యూస్) : గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు వారికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వికాస్ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీలలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో అనేక పేద కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, అర్హులైన కుటుంబాలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలో కూడా కీలకమని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో సుమారు 16 వేల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

రాజకీయ స్వార్థం కోసం కాకుండా ప్రజలకు సేవ చేసే నాయకులకే పట్టం కట్టాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...వెల్లడి

210 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు,

150 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్16(లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండ: పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పనిచేసే నాయకులను ప్రజలు ఆదరించాలని, రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఆలోచించకూడదని ఆయన పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అర్హత పొందిన 210 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను, మరో 150 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ.1,55,00,000 (రూ.1 కోటి 55 లక్షలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబం కల అని, ఆ కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులకు ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆడపిల్లల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని వివరించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేకుండా, అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, పేదల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజాప్రతినిధులుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేసే వారిని గుర్తించి ప్రోత్సహించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ గుండు సుధారాణి,మాజీ కార్పొరేటర్లు, మామిండ్ల రాజు, తోట వెంకన్న, జక్కుల రవీందర్ యాదవ్, మానస రాంప్రసాద్, విజయ శ్రీ రాజాలి, శ్రీనివాస్, శ్రీమన్, డివిజన్ అధ్యక్షులు,నాయకులు,అధికారులు, హనుమకొండ ఎమ్మార్వో, కాజీపేట ఎమ్మార్వో, కార్యకర్తలు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గీతంలో ఘనంగా దండియా ఉత్సవం శుభారంభ్ పేరిట గర్బా

-దండియా నృత్యాలు, సంగీతం, సాంస్కృతిక సందడి

పఠాన్ చేరు, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, నవరాత్రి స్ఫూర్తిని పురస్కరించుకుని, 'శుభారంభ్ 2026' పేరిట ఉత్సాహ భరితమైన దండియా ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు రంగురంగుల సాంప్రదాయ వస్త్రధారణలో హాజరయ్యారు. కళాకృతి విద్యార్థి క్లబ్ ఆధ్వర్యంలో, స్త్రీ శక్తి పర్యావరణ సామరస్యం, ప్రాంతీయ గుర్తింపునకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలతో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సంగీతం, నృత్యం, సాంస్కృతిక ఉత్సాహంతో నిండిన గర్బా, దండియా నృత్యాలతో ఈ వేడుకలు ఉత్సాహభరితమైన సాయంత్రంగా కొనసాగాయి. ఈ కార్యక్రమం, గీతం ప్రాంగణ సంస్కృతిని, గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, విభిన్న విద్యా విభాగాలకు చెందిన విద్యార్థుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందించింది. శుభారంభ్, విద్యార్థులకు ఉమ్మడి సాంస్కృతిక అనుభవాల ద్వారా ఒకరితో మరొకరు మమేకమవడానికి, మధురమైన జ్ఞాపకాలను సృష్టించుకోవడానికి, కలిసికట్టుగా ఉండే ఆనందాన్ని పంచుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది.

కామారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా నూతన కార్యవర్గం నియామకం

లోకల్ గైడ్ (16అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారు, బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ నీలం చిన్నరాజులు గారి ఆదేశాల మేరకు బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత మార్పులలో భాగంగా కామారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతు వ్యతిరేక విధానాలు పాటిస్తు రైతులపై కక్ష కట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై రైతులు ఎదుర్కొంటున్న వ్యవసాయ కరెంటు కోతలు, మరియు నాణ్యమైన కరెంటు ఇవ్వడకపోవడం వల్ల మోటార్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతన్న కి భరోసా ఇవ్వడం కోసం ఉద్యమాలు చేస్తామని, సమయానికి రైతు బంధు ఇవ్వక పోగా, రైతు బీమా పథకాన్ని ఎత్తి వేసి, కాంగ్రెస్ కి ఓటు వేసిన పాపానికి రైతులను ముప్పు తిప్పలు పెడుతున్న రేవంత్ సర్కార్ ఇప్పుడు యాసంగిపంట వేయొద్దు అని చెప్పడం విడ్డూరం అని బీజేపీ పక్షాన రైతుల సమస్యలపై ఉద్యమాల కార్యాచరణ చేస్తామని అన్నారు.

ఎన్.హెచ్.ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి.

ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఎన్.హెచ్.ఎం అన్ని క్యాడర్ల ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 4 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకు శుక్రవారం రోజున ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ఎన్.హెచ్.ఎం ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు .పెండింగ్ ఇంక్రిమెంట్లు, బోనస్, పీఆర్సీ బకాయిలను విడుదల చేయాలని, ప్రతి నెలా 1వ తేదీన వేతనాలు చెల్లించాలని, ఉద్యోగా భద్రత, ఇన్సూరెన్స్, ఈ హెచ్ ఎస్/ఈ ఎస్ ఐ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్.హెచ్.ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగుల హక్కుల సాధన పోరాటానికి ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతూ ఉంటుందని దేవేందర్ రెడ్డి తెలిపారు. గత నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదు అని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే ఎస్ రెడ్డి సహాయ కార్యదర్శి ఎండి జానీ, ఎన్ హెచ్ ఎం జేఏసీ జిల్లా నాయకులు డాక్టర్ హరిప్రియ, దయానంద్, సైదయ్య, సురేష్, ఉపేందర్ గణేష్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ తోనే బహుజనులకు భవిష్యత్తు

రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాంకృష్ణ

లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా, బ్యూరో ప్రతినిధి : బీఎస్పీ తోనే బహుజనుల జీవితాలకు భవిష్యత్తు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాంకృష్ణ అన్నారు. బీఎస్పీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షతన శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి పార్టీని చేర్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పూలే, అంబేద్కర్, కాన్షీరామ్ సిద్ధాంతాలను ప్రజలకు అందించడం ద్వారా బహుజన రాజ్యాధికార దిశగా ప్రజల్లో ఓటు చైతన్యం పెరుగుతుందని అన్నారు. ప్రస్తుతమున్న పాలకుల విధానాలతో విసిగి వేసారిన ప్రజలు రాష్ట్రంలో, దేశంలో ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని వివరించారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ పోటీలో ఉంటుందని, పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో విజయం సాధించే విధంగా పార్టీని నిర్మించాలని కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాలుగవ జోన్ ఇంచార్జ్ అంతటి నాగన్న, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్, జిల్లా ఉపాధ్యక్షులు చెట్టుకింద ఇసువప్ప, ప్రధాన కార్యదర్శి చెన్నప్ప, కార్యదర్శి కృష్ణంరాజు, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ సౌమ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్, వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గాల ఇంచార్జీలు ఫిరంగి జనార్ధన్, ఊషన్‌లోళ్ల రమేష్ బాబు, కొడంగల్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కేశవులు, నాయకులు ఆడికె మల్లేష్, టిప్పర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మున్నూరు కాపు సంఘం పటేల్ భవన్ నూతన భవన ప్రారంభోత్సవం

మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో మున్నూరు కాపు పటేల్ భవన్ ఫంక్షన్ హాల్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మున్నూరు కాపు సంఘం పటేల్ భవన్ ప్రారంభోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలలో పెళ్లిళ్లు, ఫంక్షన్లు, శుభకార్యాలు నిర్వహించుకునేందుకు వీలుగా అన్ని సౌకర్యాలతో ఈ భవనాన్ని నిర్మించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ..పెద్ద పెద్ద ఫంక్షన్ హాళ్లలో వేలకు వేలు ఖర్చు పెట్టలేని సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఈ పటేల్ భవన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఈ భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, నాగం స్వామి, నాగం మల్లికార్జున్, రౌతు కనకయ్య, మాధవరం నర్సింగ్ రావు, గాలి అనిల్, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తుడి ప్రవీణ్, సంపత్, సల్ల కృష్ణ, రేగుల రాజు, చందు, తదితరులు పాల్గొన్నారు.

నూతన బార్ కేటాయింపునకు లక్కీ డ్రా

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి 16 లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలోని బిచ్కుంద మున్సిపాలిటీలో నూతన బార్ కేటాయింపునకు సంబంధించి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. నూతన బార్ కేటాయింపునకు మొత్తం 90 దరఖాస్తులు అందినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి బి. ముకుంద రెడ్డి తెలిపారు. లక్కీ డ్రా ద్వారా ఎల్లారెడ్డికి చెందిన అతినారపు భైరవ స్వామి విజేతగా నిలిచినట్లు పేర్కొన్నారు. లక్కీ డ్రాలో టోకెన్ నంబర్ 1కు బార్ కేటాయింపు లభించినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా ఆబ్కారీ అధికారి తెలిపారు.

ఎమ్మెల్సీ పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

నాగర్ కర్నూలు ఎంపి మల్లు రవి

వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి అక్టోబర్ 16 (లోకల్ గైడ్) : ఎమ్మెల్సీ పట్టభద్రులు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి పిలుపునిచ్చారు. పట్టభద్రులు ఆన్లైన్లో కానీ ఆఫ్లైన్లో కానీ నేరుగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల ఎన్నోపల్లిలోని సాకేత్ నగర్ లో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు తమ డిగ్రీ సర్టిఫికెట్ దానికి సమానమైన సర్టిఫికెట్ ఆధార్ కార్డ్ పాస్ ఫొటోస్ అప్లోడ్ చేసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ – రంగారెడ్డి – హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరగనున్నదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్థానాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పట్టబద్రులను ఓటరుగా నమోదు చేసుకునేందుకు సహాయ సహకారం అందించాలని ఆయన సూచించారు.కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా సామ రామ్మోహన్ రెడ్డిని బరిలోకి దింపి, గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి ఓటర్ల నమోదు ప్రాథమిక సోపానం. అందుకే ప్రతి నియోజకవర్గంలో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సినియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ పట్లోళ్ల మహిపాల్ రెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ పీలారం మల్లేశం, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్ మునిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, రాంచంద్రారెడ్డి, శంకర్ యాదవ్ వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని కోరుతూ ధర్నా

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని 4 రోజులుగా సమ్మె చేస్తున్న స్పందించని యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు .శుక్రవారం తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నల్గొండ కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అసిస్టెంట్ కమిషనర్ అరుణ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 30 తో పవర్లూమ్ కార్మికుల కూలీరేట్ల ఒప్పంద గడువు ముగిసిందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నూతన రేట్లు పెంచాలని గత నాలుగు నెలలుగా అనేకమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఒప్పందంలో నెలకు కిలో బెల్లం ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు. కూలి రేట్లు పెంచినప్పటికీ బట్టలు తయారు చేసే రకం మార్చి కూలి గిట్టుబాటు కాకుండా కార్మికుల శ్రమదోపిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రస్తుతం ఇస్తున్న కూలి రేట్లు ఏమాత్రం సరిపోవటం లేదని కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో పెద్ద పండుగ దసరా పండుగ రోజు కార్మికులను సమ్మెలోకి దింపి పస్తులు ఉండే విధంగా యాజమాన్యం వ్యవహరించిందని ఆరోపించారు. తక్షణమే కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకొని యాజమాన్యంతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కూలీ రేట్లు పెంపు దల చేసి సమ్మె విరమింపజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ గంజి రాజేష్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంజి నాగరాజు, ఉపాధ్యక్షులు పెండెం బుచ్చి రాములు ,ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం పద్మా నగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య , కోశాధికారి ఎలగం అంజనేయులు, ఇండస్ట్రియల్ ఏరియా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు కోశాధికారి నిమ్మనగోటి సైదులు నాయకులు పోశం గిరి రాపోలు ప్రభాకర్, బోగు సతీష్, దొంత యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జనాభా గణన--2027 శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జనాభా గణనను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలి:

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

లోకల్ గైడ్ (16అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి) : కామారెడ్డి జిల్లాలో జనాభా గణన--2027 రెండవ దశకు సంబంధించి సెన్సెస్ ఛార్జ్ క్లర్క్‌లు, సాంకేతిక సహాయకులకు రెండు రోజుల శిక్షణా తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో జిల్లాలోని 25 మండలాలు, 4 మున్సిపాలిటీలకు చెందిన సిబ్బంది పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, జనాభా గణన అత్యంత కీలకమైన జాతీయ కార్యక్రమమని, ఇందులో ప్రతి వివరాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. శిక్షణా తరగతులను సిబ్బంది సద్వినియోగం చేసుకొని, జనాభా గణనకు సంబంధించిన విధివిధానాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. శిక్షణలో భాగంగా జనాభా గణనకు సంబంధించిన 40 రకాల ప్రశ్నలు, వాటి ద్వారా సమాచార సేకరణ విధానం, స్వీయ గణన ప్రక్రియ, సి.ఎం.ఎం.ఎస్. పోర్టల్‌లో చేపట్టాల్సిన సాంకేతిక ప్రక్రియలపై మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పిస్తున్నా రు. క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి రఘునందన్, జిల్లా గణాంకాల అధికారి కార్యాలయానికి చెందిన మాస్టర్ ట్రైనర్లు భుక్య రవికుమార్, ఏ.ఆర్. యుగంధర్ బాబు, సెన్సెస్ ఛార్జ్ క్లర్క్‌లు, సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ తెండెల్లి

శేరిలింగంపల్లి బతుకమ్మ సంబరాలలో సందడి చేసిన కల్వకుంట్ల కవిత

-బతుకమ్మ వేడుకలలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన టిఆర్ఎస్

-రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా అత్యంత వైభవంగా సాగాయి. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ ఆడబిడ్డల పండుగ అయిన బతుకమ్మ పండుగకు ఉన్న ప్రాధాన్యతను ఆమె వివరించారు. బతుకమ్మ సంబరాల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సందడి చేశారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని చాటేలా వేడుకలు జరిగాయి. అనంతరం నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు కల్వకుంట్ల కవిత స్వయంగా బహుమతులు అందజేసి అభినందించారు. దీంతో మహిళలలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ప్రజల భారీ భాగస్వామ్యం, మహిళల సందడి మధ్య బతుకమ్మ పండుగ వైభవం అంబరాన్ని అంటింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

జై బీమ్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ 06 ను ప్రారంభించిన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ ..

ఐక్యతకు పట్టుదలకు సమిష్టి విజయానికి క్రికెట్ ఎంతో స్ఫూర్తి..

యువతలో క్రమ శిక్షణకు క్రీడలు ఎంతో దోహద పడతాయి..

ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ కుమార్ రెడ్డి..

లోకల్ గైడ్ న్యూస్ 16 కొందుర్గ్ : కొందుర్గు మండల కేంద్రంలో జైభీమ్ క్రికెట్ టోర్నమెంట్ సీసన్-6 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరై చాలా లాంఛనగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా,మానసిక ఉల్లాసానికి పరస్పర సోదరభావానికి ఉపకరిస్తాయని క్రీడాకారులు చక్కటి క్రీడా స్ఫూర్తితో రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కొందుర్గ్ మాజి జడ్పీటిసీ రామకృష్ణ,మహదేవ్ పూర్ సర్పంచ్ అనుష రవిందర్ రెడ్డి,బిఆర్ ఎస్ రాష్ట్ర యువనాయకులు సుందర్, కొందుర్గ్ వార్డు మెంబరు వసూరి,విశ్వనాథ్ పూర్ సర్పంచి సుండు రాములు, ఉత్తరాశి పల్లి డిప్యూటి సర్పంచి అలీం ఉమ్మెంత్యాల మాజి సర్పంచి నర్సిములు, అయోధ్య పూర్ మాజి సర్పంచి గౌపాల్ నాయక్, గంగన్న గుడెం మాజి సర్పంచి శేకర్, జనార్థన్ గౌడ్, కొందుర్గ్ రఘునాథ్ గౌడ్, శ్రీరంగ పూర్ గ్రామ కమిటి అద్యక్షుడు యదయ్య, బైరం పల్లి శ్రీకంత్, టేకులపల్లి కృష్ణ, తంగెళ్లపల్లి మాజి డిప్యూటి రవిందర్ రెడ్డి, వార్డు మెంబరు ప్రవీణ్, ముత్పూర్ మాజి వార్డు మెంబరు సందీప్, లాలాపేట నవాజ్ రెడ్డి, యువ నాయకులు విజయ్ కుమార్, లక్ష్మణ్ ముదిరాజ్, అనంత రాములు, మురళీధర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రాజశేకర్, ప్రభాకర్, బుట్ట యదగిరి, జైభీం ప్రీమియం నిర్వాహకులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-జోనల్ కమిషనర్ నారాయణ అమిత్

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో వైభవంగా బతుకమ్మ

సంబరాలు..యుసిడి,విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అర్బన్ కమ్యూనిటీ డెవలప్ మెంట్ (యుసిడి) విభాగం, అర్బన్ బయోడైవర్సిటీ (యుబిడి) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ సంబరాల్లో జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ తో పాటు యుసిడి, యుబిడి విభాగాల అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అమర్చి, సాంప్రదాయ బతుకమ్మ పాటలతో జోనల్ కార్యాలయ ప్రాంగణంలో కోలాహలం సృష్టించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

చిన్న ఉమ్మెంత్యాల--కొందుర్గ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం ఎప్పుడు..

బారీ గుంతలతోతరచు ప్రమాదాలు కొత్తవారు వస్తె అంతే సంగతి..

రాత్రి వేళ్ళలో మరి ప్రమాదకరంగా మారిన చిన్న ఉమ్మెత్యాల రోడ్ పరిస్థితి....

లోకల్ గైడ్ న్యూస్ 16 కొందుర్గ్ : రంగారెడ్డి జిలా కొందుర్గ్ మండమలోని చిన్న ఉమ్మెత్యాల రోడ్ పరిస్థితి చాలా దారుణంగా తయారైంది,ఈ మార్గములో కొత్త. ప్రయాణికులు ప్రయాణం చేస్తే అంతే సంగతి జరుగుతుంది , కొందుర్గ్ నుండి చిన్న ఉమ్మెంత్యాల వయా షాబాద్ మార్గములో ప్రయాణం చాలా సులువు తక్కువ సమయంలో ఇటు షాద్ నగర్ అటు చేవెళ్ల వెళ్ళటానికి అనువుగా ఉంటుంది,ఈ మార్గములో తరచూ రాత్రి ప్రమాదాలు జరుగుతూ ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు, గడచిన వారం రోజుల క్రితం,నర్సింలు అనే ప్రయాణికుడు సుల్తానాపూర్ గ్రామం పరిగి మండలం వ్యక్తి ఈ మార్గములో ప్రయాణం చేస్తూ గుంతల మయం రోడ్ గుర్తువిరుగక ప్రమాదంజరిగి తీవ్ర గాయాలపాలై ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డాడు,ఈ రోడ్ ను స్థానిక ఎమ్మెల్యే గడచిన రెండు నెలల క్రితం శంకుస్థాపన చేసిన నేటికి కూడా రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం కాక పోవటం చాలా శోచనీయం,ఈ మార్గములో అత్యవసర వైద్య.సేవలైన ప్రసూతి సేవలు వృద్ధులు వికలాంగుకు విద్యార్థులు ప్రయాణం చేయాలంటే ఎంతో ప్రయాస పడాల్సిన అవసరం ఏర్పడుతుంది,కావున సంబంధిన అధికార యంత్రాంగం వేగవంతమైన చర్యలు చేపట్టి చిన్న ఉమ్మెత్యాల రోడ్ నిర్మాణ పనులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు..

బూర్గులలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రూ.15 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

-- అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు

బూర్గుల గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు

-- త్వరలో బస్సు సౌకర్యం కల్పిస్తాం

(లోకల్ గైడ్ షాద్ నగర్) : ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామంలో నేడు రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. బూర్గుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో 31 ఇళ్లు, రెండో విడతలో 14 ఇళ్లు మంజూరు చేశామని, మొత్తం 45 ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించామని పేర్కొన్నారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్ మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా బూర్గుల గ్రామంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించామని వెల్లడించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. అలాగే బూర్గుల గ్రామ ప్రజల రవాణా సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అతి త్వరలో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎల్‌ఎన్‌నో ప్రభావంతో నీటి కొరత ఏర్పడటంతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు పంట నష్టం జరగకుండా ఉండేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిరోజూ అదనంగా మూడు గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరినట్లు తెలిపారు. అదనపు విద్యుత్ సరఫరాతో రైతులకు సాగునీటి అవసరాలు తీరి, పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, విద్య, రవాణా, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కొత్తూరు టౌన్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సర్పంచులు యాదగిరి, రాజగోపాల్ రెడ్డి, వడ్ల జంగయ్య, నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాంగరీ రవి, తాలూకా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్, నాయకులు ముబారక్ అలీ ఖాన్, కుమార్ నాయక్, వెంకటేష్, నర్సప్ప గూడ క్రిష్ణ, శ్రీనివాస్ రెడ్డి, బూర్గుల మాజీ సర్పంచ్ శివకుమార్, కడియాల కుంట తండా మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ గ్రామ అధ్యక్షుడు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

శబరిమల మహా పాదయాత్ర స్వాములకు అన్నదానం, మెడికల్ కిట్ల పంపిణీ

అయ్యప్ప స్వాములకు సన్మానం చేసిన మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

గండిపేట, అక్టోబర్ 16 (లోకల్ గైడ్): దివ్యజ్యోతి శబరిమల మహా పాదయాత్రలో భాగంగా ముత్యం రెడ్డి గురుస్వామి నేతృత్వంలో 170 మంది స్వాములు చేపట్టిన యాత్రలో భాగంగా గురువారం కొత్తూరులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బండ్లగూడ జాగీరు మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ స్వాములను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొంటున్న స్వాములకు అన్నదానం చేశారు. యాత్రలో స్వాముల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని మెడికల్ కిట్‌లను అందజేశారు. శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులతో పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా సాగాలని ఆమె ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఈ మహా పాదయాత్రలో పాల్గొంటున్న స్వాములకు సేవ చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు

ప్రజల భద్రతకు పెద్దపీట --6.06 కోట్ల నిధులు మంజూరు!

లోకల్ గైడ్ అక్టోబర్ 16మహబూబాబాద్ : హైటెన్షన్ విద్యుత్ టవర్ల పట్టణ కేంద్రానికి దూరంగా మార్చుటకు రూ.6.06 కోట్ల నిధులు మంజూరు! మహబూబాబాద్ జిల్లా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధితో పాటు ప్రజల ప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో భాగంగా 11 కేవీ, 33 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్లు, టవర్ల తొలగింపునకు అవసరమైన రూ.6 కోట్ల 6 లక్షల నిధులను తక్షణమే మంజూరు చేయించేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రత్యేకంగా మాట్లాడి కృషి చేశారు. పట్టణ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, మహబూబాబాద్ పట్టణాన్ని మరింత సురక్షితంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రథమ లక్ష్యం -- పట్టణ అభివృద్ధే మా సంకల్పం! మహబూబాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పలు వార్డుల కౌన్సిలర్లు అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా మణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

శ్రీ ఇందు కళాశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

ప్రత్యేక ఆకర్షణగా 7 అడుగుల భారీ బతుకమ్మ

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించిన విద్యార్థినులు

ఇబ్రహీంపట్నం అక్టోబర్16(లోకల్ గైడ్) : శ్రీ ఇందు ఇన్‌స్టిట్యూషన్స్‌లో తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సంస్థ చైర్మన్ ఆర్. వెంకట్ రావు, యాజమాన్య ప్రతినిధులు ఆర్. అనూప్ చక్రవర్తి, జె. శ్రీకర్ ఆధ్వర్యంలో గురువారం ప్రాంగణంలో ఈ ఉత్సవాలను నిర్వహించారు...రంగురంగుల తీరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలు ప్రాంగణానికి ప్రత్యేక శోభను చేకూర్చాయి. ముఖ్యంగా కళాశాల ప్రాంగణంలో కొలువుదీర్చిన ఏడు అడుగులకు పైగా ఎత్తున్న భారీ బతుకమ్మ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థినులు, అధ్యాపకురాళ్ళు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై, లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు...ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ... యువతలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన, గౌరవం పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఏటా ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. మన సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

ఖానాపూర్‌లో వైభవంగా శరన్నవరాత్రి వేడుకలు

సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు.. అన్నదానం

గండిపేట, అక్టోబర్ 16 (లోకల్ గైడ్): నార్సింగి సర్కిల్ గండిపేట డివిజన్ పరిధిలోని ఖానాపూర్‌లో శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల పదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం శ్రీ సరస్వతీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుద్దాల రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ వేడుకలతో ఖానాపూర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

పించనిపించడి సారు.. సాయం చేయండి సారు...

అర్హత ఉన్న ప్రభుత్వ ఆదరణ కరువు..

సదరం 50 శాతం మించి ఉన్న సర్కారు సాయం సున్నా..

పూట గడవక బుక్కెడు బువ్వ కోసం ప్రక్క గ్రామాలలో బిక్షాటన చేస్తున్న దివ్యాంగుడు..

లోకల్ గైడ్ న్యూస్ 16 కొందుర్గ్ : దిక్కు లేని నిరుపేద దివ్యాంగుడు బుక్కెడు బువ్వ కోసం, ప్రతి దినం దీనంగా దిగులు పడుతూ ప్రక్క గ్రామాలలో బిక్షాటన చేస్తు కాలం వెళ్లదీస్తున్న పరిస్థితి చాలా బాధను కలిగిస్తోంది వివరాలలోకి వెళితే రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని బైరంపల్లి గ్రామానికి గ్రామానికి చెందిన మంగళి నర్సింలు తన కన్నా తల్లి తప్ప ఎవ్వరు లేని నిరు పేద గడచిన 10 సంవత్సరాల క్రితం ఇంటి పెద్ద గా సంసారం మొత్తం ఆయనే చక్కదిద్దే వాడు గత ఐదుసంవత్సరాల క్రితం షాద్ నగర్ ప్రాంతంలో జరిగిన రోడ్.ప్రమాదంలో తలకు తీవ్ర మైన గాయం కావటం వల్ల తన శరీరంలో ఒక ప్రక్క పక్షవాతానికి గురై శాశ్వత వికలాంగత్వం ఏర్పడినది అతని అవిటి తన్నాన్ని చూసి అతని భార్య.తన ఇద్దరు పిల్లలతో పుట్టింటికి వెళ్ళిపోయి ఒంటరిని చేసింది తన తండ్రి గడిచిన 6 సంవత్సరాల క్రితం రోడ్ ప్రమాదంలో మరణించాడు తదనంతరం కుటుంబ బాధ్యతలను.తన్న.తమ్ముడు యాదగిరి చూస్తుండగా గడచిన రెండు సంవత్సరాల క్రితం గ్రామానికి సమీప వ్యవసాయం బావిలో తెల్లవారే సరికి శవమై మరింత బాధను కలిగించాడు ఒక్కప్పుడు బాగానే ఉన్న నేడు మాత్రం తన కన్నా తల్లి తప్ప ఎవ్వరు లేని అనాథ తనకు ప్రభుత్వం సదరం పించను అర్హత 50శాతం మించిన పత్రం ఏడాది క్రితం అందించిన ఇప్పటి వరకు కూడా తనకు పించను మంజూరి కాలేదని జీవితం భారంగా మారిందని.అమ్మకు భారం కాకుండా సొంత ఊర్లో ప్రక్క గ్రామాల్లో బిక్షాటన చేస్తూ కాలం వెళ్ళ దీస్తున్నానని ప్రభుత్వం మా లాంటి నిరుపెద్దలకు జీవిత బరోసాకు ప్రత్యేక పథకాలను మంజూరు చేస్తూ వికలాంగుల పించను మంజూరి చేసి రక్షించాలని కోరుతున్నాడు ....

లింగంపల్లి శివాజీ నగర్ లో ఘనంగా దసరా నవరాత్రి వేడుకలు

లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని లింగంపల్లి శివాజీ నగర్ లో దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శివాజీ నగర్ పార్కు వద్ద ప్రతిష్టించిన అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. స్థానిక కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా, శుక్రవారం సరస్వతి దేవి అలంకరణతో పూజలు అందుకున్నారు. శుక్రవారం అమ్మవారి మండపం ఆవరణలో సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ప్రత్యేక పూజల్లో కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: కాలకమ్మ రెండెక్షి

ఇన్ఫాంట్ జీసస్‌లో ఎన్‌సీసీ శిబిరం

డ్రోన్ టెక్నాలజీ, రైఫిల్ శిక్షణ పరిశీలించిన కర్నల్ ప్రశాంత్ కుమార్

504 మంది క్యాడెట్లకు శిక్షణ.. నిర్వహణపై ప్రశంసలు

శంషాబాద్, అక్టోబర్ 16(లోకల్ గైడ్ :- శంషాబాద్‌లోని ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ శిక్షణ శిబిరాన్ని హైదరాబాద్ ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కర్నల్ ప్రశాంత్ కుమార్ సందర్శించారు. డ్రోన్ టెక్నాలజీ, రైఫిల్ శిక్షణ కార్యక్రమాలను పరిశీలించి క్యాడెట్ల క్రమశిక్షణ, శిబిరం నిర్వహణ తీరును అభినందించారు.అక్టోబర్ 10న ప్రారంభమైన ఈ శిబిరం 19వ తేదీ వరకు కొనసాగనుంది. క్యాంప్‌కు చేరుకున్న కర్నల్‌కు క్యాడెట్లు గార్డ్ ఆఫ్ ఆనర్‌తో స్వాగతం పలికారు. అనంతరం శిక్షణ ఏర్పాట్లు, క్యాడెట్ల నివాస గదులను పరిశీలించారు. పర్యావరణ అవగాహన, కేంద్ర సాయుధ పోలీసు బలగాల ర్యాంకులు, హోదాలపై అధికారులు ప్రత్యేక ఉపన్యాసాలు ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ, తమ పాఠశాలలో ఎన్‌సీసీ శిబిరం నిర్వహించడం గర్వకారణమన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం పెంపొందించేందుకు ఎన్‌సీసీ శిక్షణ దోహదపడుతుందని పేర్కొన్నారు.క్యాంప్ కమాండెంట్ వింగ్ కమాండర్ వై.వి.ఆర్. కుమార్, డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ స్క్వాడ్రన్ లీడర్ ఆర్. కృష్ణయ్య పర్యవేక్షణలో శిక్షణ కొనసాగుతోంది. ఈ శిబిరంలో 504 మంది ఎన్‌సీసీ క్యాడెట్లతో పాటు 34 మంది ఏఐవీఎన్‌సీ డికిట్టింగ్ క్యాడెట్లు పాల్గొంటున్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, పాఠశాల పీఈటీ కోలా రవి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

ఘనంగా కుంకుమ్మ అర్చన, చండిహోమం వేడుకలు

రాజేంద్రనగర్ అక్టోబరు 16, (లోకల్ గైడ్) : అత్తాపూర్ సర్కిల్ పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. బుద్వేల్ రైల్వే స్టేషన్‌లోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారు ఐదో రోజు లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కొలువుదీరిన లలిత త్రిపుర సుందరి దేవి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉదయం వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ జరిగిన పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అమ్మవారిని దర్శనించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా అమావారి మండల దగ్గర కుంకుమ్మ అర్చన ఘనంగా నిర్వహించారు.ప్రతిరోజూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం నెలకొంది.ఈ కార్యక్రమంలో బస్తి వాసులు మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, శ్రీను,రంగయ్య,సత్తయ్య, అనంత్ రెడ్డి, జంగయ్య, హన్మంత్,చిరంజీవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా చండిహోమం

బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటి హల్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రాంగణంలో ఆరో రోజు శుక్రవారం వేదపండితుల ఆధ్వర్యంలో మహాచండి హోమం ఘనంగా నిర్వహించారు.పలువురు దంపతులు హోమంలో కుర్చీని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పూల అనుసూజ – సత్తయ్య ముదిరాజ్ జ్ఞాపకార్థంగా పూల పూల లావణ్య –వెంకటేష్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బస్తి పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో వేపకాయల బతుకమ్మ కోలాహలం!

కారేపల్లి, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్): కారేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో బి. పద్మ ఆధ్వర్యంలో వేపకాయల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామపంచాయతీలకు చెందిన మహిళా కార్యదర్శులు ఈ వేడుకల్లో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహంగా నిర్వహిస్తూ పండుగ శోభను చాటారు.

భారత్ లో కల్లోలం సృష్టించేందుకు అమెరికా నిధులా

అమెరికా గాయని మేరీ మిల్బెన్ సంచలన ఆరోపణలు

యువ దేశభక్తులారా లేవండి, కాక్రోచ్ పార్టీపై తిరగబడండి..మోదీకి మద్దతుగా మేరీ పిలుపు



హైదరాబాద్, అక్టోబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): వాషింగ్టన్ న్యూఢిల్లీ, భారత ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా అమెరికాలోని కొందరు దాతలు భారత్ లో అరాచకాన్ని సృష్టించేందుకు నిధులు సమకూరుస్తున్నారని ప్రముఖ అమెరికన్ గాయని మేరీ మిల్బెన్ సంచలన ఆరోపణలు చేశారు. భారత్ లోని అందమైన యువ దేశభక్తులకు పేరుతో ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అభిజీత్ దీప్కే, కాక్రోచ్ పార్టీకి అమెరికాలోని మోదీ వ్యతిరేక దాతలు నిధులు అందిస్తున్నారని ఆమె ఆరోపించారు. "మౌనంగా ఉండాల్సిన సమయం ఇది కాదు. మీ ప్రధాని గత 25 ఏళ్లుగా, అందులో 12 ఏళ్లుగా ప్రధానిగా, వరుసగా మూడుసార్లు ఎన్నికై దేశానికి సేవ చేస్తున్నారు. ఆయన నా దేశం నుంచి వచ్చే విచ్ఛిన్నకర శక్తులకు తలొగ్గరు" అని మేరీ మిల్బెన్ భరోసా ఇచ్చారు. ఈ దాతలకు ప్రపంచవ్యాప్తంగా ఒకే ప్యాట్రన్ ఉందని ఆమె బయటపెట్టారు. ప్రపంచంలోని సంప్రదాయవాద నాయకులను టార్గెట్ చేయడం, ఆ దేశానికి చెందిన అమెరికాలో చదువుకున్న వ్యక్తిని కనుగొని, వారిని రాడికలైజ్ చేసి, తిరిగి వారి దేశానికి పంపి, అక్కడ గందరగోళం, విధ్వంసం సృష్టించేందుకు నిధులు ఇవ్వడం వారి పద్ధతి అని తెలిపారు. వారిలో ఎవరూ సఫలం కాలేదు కానీ, దేశ అభివృద్ధి, పాలనపై ప్రభావం చూపారని ఆమె అన్నారు. ఇప్పుడు భారత్ లో భారత నేలపై పుట్టి, పెరిగి, చదువుకున్న కొత్త గొంతు లేవాల్సిన సమయం వచ్చిందని మేరీ పిలుపునిచ్చారు. కాక్రోచ్ పార్టీ యొక్క విచ్ఛిన్నకర స్ఫూర్తికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలిపేందుకు, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛను కాపాడేందుకు ఎప్పుడూ ఒక ప్రతిఘటన ఉద్యమం ఉండాలని ఆమె అన్నారు. "లేవండి యువ దేశభక్తులారా! లేవండి!" అంటూ ఆమె తన ప్రకటనను ముగించారు.

రెడ్ క్రాస్ సొసైటీ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లాలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు స్థలం కేటాయిస్తామని కలెక్టర్ హామీ రాష్ట్రంలోనే సభ్యత్వంలో రెండో స్థానంలో నిలిచిన కామారెడ్డి బ్రాంచ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 16 లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం (ఓత్ టేకింగ్ సెర్మనీ) అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జిల్లా అధ్యక్షులు ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా అడిషనల్ కలెక్టర్లు విక్టర్ , గిరి,ఇతర జిల్లా ఉన్నతాధికారులు విచ్చేశారు. ఇటీవల ఏకగ్రీవంగా (యునానిమస్ గా) ఎన్నికైన నూతన కమిటీ సభ్యులచే జిల్లా కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాలో అద్భుతమైన సేవలు అందిస్తోందని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన ఈ టీమ్ కృషితో కామారెడ్డి జిల్లా బ్రాంచ్ రాష్ట్రంలోనే అత్యధిక మెంబర్‌షిప్ నమోదు చేసి, రెండో స్థానంలో నిలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు స్థల నిడివి: కామారెడ్డి జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు విశేష కృషి చేయాలని నూతన కమిటీకి కలెక్టర్ సూచించారు. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని (ప్లేస్) కేటాయించడంలో జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా కీలక హామీ ఇచ్చారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజారోగ్యానికి సంబంధించిన పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వీటితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'నషా ముక్త్ భారత్' ఉ 'టీబీ ముక్త్ భారత్' లాంటి సామాజిక కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ముందుండి చురుగ్గా పనిచేయాలని ఆయన కోరారు.ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యులు: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి జిల్లా బ్రాంచ్ నూతన చైర్మన్‌గా డాక్టర్ యం.సంజీవరెడ్డి, స్టేట్ ఎంసీ మెంబర్‌గా డాక్టర్ యం.జైపాల్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా దస్తిరామ్, ట్రెజరర్‌గా రమేష్ రెడ్డి, మాజీ చైర్మన్ రాజన్న లతో పాటు డిస్టిక్ ఎంసీ మెంబర్స్ నాగరాజు గౌడ్, కృష్ణ, గోవర్ధన్, సదాశివరెడ్డి, శ్రీధర్ జోషి, ఓకాంత్, దత్తాత్రి, కిరణ్ ఈ సందర్భంగా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మహోత్సవంలో జిల్లా లేబర్ ఆఫీసర్ శశికుమార్, ఎలక్షన్ ఆఫీసర్ ప్రశాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి మల్లికార్జున్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట్, ఇతర జిల్లా స్థాయి అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో దివాల్ తీసిన అన్నదాతలు

విద్యుత్ కోతతో యాసంగి పంటలుఎండు ముఖం ట్రిప్పింగ్ లోవోల్టేజ్ సమస్య తీవ్రం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రా కొడంగల్ కు ముఖ్యమంత్రా విద్యుత్ కోతతో తాగు సాగు నీటి కష్టాలు మీడియా సమావేశంలో మాట్లాడిన బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కుమ్మర్ పల్లి గోపాల్ ముదిరాజ్

లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 : కరెంట్ గోసతో రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభ పటేల్ బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కుమ్మరపల్లి గోపాల్ ముదిరాజ్ ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రా లేక కొడంగల్ కు మాత్రమే ముఖ్యమంత్రా అని మీడియా ముఖంగా ప్రశ్నించారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల ఎన్నేపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ లో నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుంది కానీ వికారాబాద్ ప్రాంతంలో మాత్రం కోతలకు అడ్డు అదుపు లేకుండా ఉంటుందని భజమెత్తారు. ట్రిప్పింగ్ లోవోల్టేజ్ సమస్యలతో బోరు మోటర్లు కాలిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కుటుంబ సభ్యులందరూ రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడితే గాని నాలుగు నోటిలోకి వెళ్ళవని వారు స్పష్టం చేశారు. అప్పులు తెచ్చి పంటలు వేసుకుంటే రైతుల కళ్ళముందే వేసిన పంటలు ఎండిపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు కోతలతో సాగునీటితో పాటు తాగునీటి కూడా కష్టాలు వస్తున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మనిషికి ఒక పూట కూడు లేకపోయినా గుక్కెడు నీళ్లు అత్యంత ఆవశ్యకమని వారు గుర్తు చేశారు. మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ పడగళ్ల అశోక్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ గయాజ్, ఏఎంసీ మాజీ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, ఆలంపల్లి దాసు, రాయికల్ మల్లేశం నరసింహ గాండ్ల మల్లికార్జున్ సుభాన్ రెడ్డి తదితర బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

లచ్చమ్మ కు నివాళి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్

లోకల్ గైడ్ అక్టోబర్ 16మహబూబాబాద్ జిల్లా : గ్రామం ఇంటికన్నే కేసముద్రం మండలం. కాంగ్రెస్ పార్టీ నీకాసైనా నాయకురాలు ను కోల్పోయింది - మండల అధ్యక్షులు సమ్మిగౌడ్‌కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మండల అధ్యక్షులు -అల్లం నాగేశ్వర్ రావు కేసముద్రం మండలం లోని ఇంటికన్నే గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకురాలు రాజులపాటి లచ్చమ్మ మృతి చెందిన విషయం స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య,వార్డ్ సభ్యులు బొల్లం రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న కేసముద్రం మండలపార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మిగౌడ్ ఇంటికన్నే గ్రామానికి వెళ్లి రాజులపాటి లచ్చమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆమె పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని, ఇలాంటి క్లిష్ట పరిస్థితి లో వారి కుటుంబం మెనోధైర్యాన్ని కోల్పోకుండా ఉండేలా భగవంతుడు తోడుగా ఉండాలని కోరారు..రాజులపాటి లచ్చక్క, వారి కుటుంబం దశబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కుటుంబం అనీ, వారికుటుంబానికి మండల, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు..లచ్చమ్మ మృతిపట్ల పట్ల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు,ఝూజూ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు సంతాపం తెలియజేసి నివాళి అర్పించారు..ఆమె భౌతికకాయంపై కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువతో దహన సంస్కారాలు చెయ్యాలని కోరారు.. లచ్చమ్మ భర్త రాజులపాటి కట్టయ్య కాగా, కుమారులు రాజులపాటి అశోక్, వెంకన్న, దేవేందర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో లచ్చక్క కుటుంబ సభ్యులు అల్లం వెంకన్న,ఇంటికన్నె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజులపాటి మల్లయ్య, మిట్ట గడుపుల యాకయ్య, ఎండీ నిజాముద్దీన్, బోళ్ల రమేష్ యాదవ్, గాదే శీను, మల్లెల లక్ష్మీనారాయణ, రాజులపాటి ఉప్పలయ్య, బోళ్ల హరీష్, వర్ధిల్లి రంజిత్ గౌడ్, కొల్లూరి వెంకన్న, బెజ్జం శివ, చంద్రు తండా సర్పంచ్ బానోత్ శీను నాయక్, నల్లమాస ఉప్పలయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎల్ నినో ప్రకృతి విపత్తును అందరం కలిసికట్టుగా ఎదుర్కొందాం

ప్రజా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ సలహాలు పాటించాలి రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుంది 97 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ వికారాబాద్‌లో శివసాగర్ చెరువును ట్యాంక్ బండ్ తరహాలో సుందరీకరిస్తాం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

లోకల్ గైడ్ వికారాబాద్, జిల్లా బ్యూరో అక్టోబర్ 16 : భారత్‌తో పాటు ప్రపంచ దేశాలను వణికిస్తున్న ప్రకృతి విపత్తు 'ఎల్ నినో'ను ప్రజలందరం కలిసికట్టుగా ఎదుర్కొందామని తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున వికారాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి గడ్డం అనన్యలతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సాగు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి ఈ సందర్భంగా ఎల్ నినో విపత్తు, దాని ప్రభావంపై స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడారు. ఎల్ నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 దేశాలపై ఉందని, ఇదొక తీవ్రమైన ప్రకృతి విపత్తు అని పేర్కొన్నారు. ప్రజలు, ముఖ్యంగా రైతులు ప్రజా ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలను పాటిస్తూ ముందుకు సాగాలని కోరారు. రైతాంగానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సాగుకు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఎల్ నినోను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వానికి రైతులు సహకరించాలని కోరారు. పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసాపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉన్నత లక్ష్యంతోనే తెలంగాణ ప్రజా ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సహాయం అందిస్తోందని స్పీకర్ అన్నారు. నిరుపేదల ఆడబిడ్డల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం చెక్కులను అందజేస్తోందన్నారు. మొత్తం 97 మంది లబ్ధిదారులకు ?97,11,252 (తొంభై ఏడు లక్షల పదకొండు వేల రెండు వందల యాభై రెండు రూపాయలు) విలువైన చెక్కులను అందించారు. ఇందులో 58 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు, 39 మంది షాదీ ముబారక్ లబ్ధిదారులు ఉన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురురాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తోందని చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలందరికీ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తీపి కబురు అందించనున్నారని, మరో రెండు మూడేళ్లలో కొత్త పథకాలను సమర్థవంతంగా అమలు చేయనున్నారని స్పీకర్ తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంతో పాటు వికారాబాద్ పట్టణం తమ హయాంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ తరహాలో వికారాబాద్ టౌన్‌లోని శివసాగర్ చెరువును సుందరీకరణ చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. వేగంగా వికారాబాద్ పట్టణాభివృద్ధి: మున్సిపల్ చైర్‌పర్సన్ అనన్య ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వ పాలనలో వికారాబాద్ పట్టణం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తికావస్తున్నాయని, త్వరలోనే మిగిలిన పనులన్నీ కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పాల్గొన్న నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్/కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి

నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డీసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్

నర్సంపేట/నల్లబెల్లి లోకల్ గైడ్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్, ఖూా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని క్రైమ్ రిజిస్టర్లు, వివిధ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ నిర్వహణ తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలని, నాణ్యమైన దర్యాప్తుతో నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, స్టేషన్ కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, విధుల్లో అప్రమత్తంగా ఉండాలని డీసీపీ ఆదేశించారు. ఈ తనిఖీలో నర్సంపేట ఏసీపీ పి. రవీందర్ రెడ్డి, దుగ్గొండి సీఐ, నల్లబెల్లి ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

వట్టినాగులపల్లి 100 ఫీట్ల రోడ్డును వెంటనే పూర్తి చేయాలి

పూర్తి చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా

గండిపేట, అక్టోబర్ 16 (లోకల్ గైడ్): నార్సింగి సర్కిల్ గండిపేట డివిజన్ పరిధిలోని వట్టినాగులపల్లిలో 100 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శుక్రవారం నిరసన వ్యక్తం చేస్తూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....2017లోనే ఈ రోడ్డుకు అనుమతులు మంజూరయ్యాయని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కొంతమేర రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు కలిసి కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారని గుర్తుచేశారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మూడేళ్లు గడుస్తున్నా రోడ్డు పనులను పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

పనులు పూర్తి చేయకపోతే భారీ ఆందోళన

వట్టినాగులపల్లిలో నిలిచిపోయిన 100 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి పనులను పూర్తి చేయకపోతే రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు వట్టినాగులపల్లికి చేరుకుని భారీ ధర్నా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి వట్టోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ధారా వెంకటేష్, బేగరి విష్ణు, బక్కని సాయి, శ్రీకాంత్ రెడ్డి, పర్వత రాజు, ధారా మహేందర్ చారి, నరేష్, బెంజిమెన్, శేఖర్, ఉదయ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

-- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నూతనంగా బాధ్యతలు చేపట్టిన పోలీసు అధికారులు..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో మర్యాదపూర్వక భేటీ

(లోకల్ గైడ్ షాద్ నగర్) : నూతనంగా బాధ్యతలు చేపట్టిన కేశంపేట సీఐ శ్రీనివాస్, షాద్‌నగర్ ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పోలీసు అధికారులు ఎమ్మెల్యేకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా షాద్‌నగర్ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

నవరాత్రి ఉత్సవాల్లో ఎన్నేపల్లి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన స్పీకర్

లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా బ్యూరో : దేవీ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా వికారాబాద్ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ తోట్ల ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అధికారులు, పూజారులు, స్థానిక నాయకులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్పీకర్ గారు మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని, రాష్ట్రం ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే శక్తిని ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ వెంట వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, వికారాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌తో వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి చర్యలు

అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, డీపీఆర్‌లను వివరించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్16(లోకల్ గైడ్ న్యూస్) : రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, సీడీఎంఏ డాక్టర్ టి.కె. శ్రీదేవి శుక్రవారం హైద్రాబాద్ నుండి రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద చేపట్టనున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న పాల్గొని మాట్లాడుతూ... గ్రేటర్ వరంగల్ నగరంలో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద ప్రతిపాదించిన అభివృద్ధి పనులు, వాటికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికల వివరాలను వెల్లడించారు.నగరంలో ఆర్థిక కార్యకలాపాల అభివృద్ధి, రవాణా ఆధారిత పట్టణాభివృద్ధి, ప్రాంతీయ ప్రణాళిక, పట్టణ పునరుద్ధరణ, తాగునీరు, పారిశుద్ధ్యం, నగర ప్రాంతాల పునరాభివృద్ధి వంటి కీలక అంశాలకు సంబంధించిన ప్రతిపాదనలను వివరించారు. నగర భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీఓ అజిత్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మహేందర్, రవికుమార్, సంజయ్ కుమార్, భీమ్‌రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చింతగూడ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా -- ఎమ్మెల్యే

బాలానగర్ నుంచి చింతగూడకు బీటీ రోడ్డు నిర్మాణానికి హామీ

(లోకల్ గైడ్ షాద్ నగర్) : ఫరూఖ్‌నగర్ మండలం చింతగూడ గ్రామంలో నేడు గ్రామ పంచాయతీ భవనం, సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు మాట్లాడుతూ చింతగూడ గ్రామ సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు బాలానగర్ నుంచి చింతగూడ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణం చేపట్టలేకపోయిన అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిశీలించి, అర్హులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడటంతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ప్రతిరోజూ అదనంగా మరో మూడు గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరినట్లు వెల్లడించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల నిర్మాణం, గృహ వసతి, తాగునీరు, విద్యుత్ వంటి ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు స్పష్టం చేశారు.ఈ

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కొత్తూరు టౌన్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, సర్పంచులు నరేష్ యాదగిరి, రాజగోపాల్ రెడ్డి, వడ్ల జంగయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాంగారి రవి, తాలూకా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్, నాయకులు ముబారక్ అలీ ఖాన్, కుమార్ నాయక్, వెంకటేష్, నర్సప్ప గూడ క్రిష్ణ, శ్రీనివాస్ రెడ్డి, చింతగూడ మాజీ సర్పంచ్ ఆనంద్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- పర్యటించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

గురిజాలలో కురుమ సంఘ భవనం ప్రారంభం.

నర్సంపేట / చెన్నారావుపేట, అక్టోబర్ 16: నర్సంపేట నియోజకవర్గంలో శుక్రవారం అభివృద్ధి పనుల సందడి నెలకొంది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.గురిజాలలో కురుమ సంక్షేమ భవనం ప్రారంభం: ఉదయ ం నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో నూతనంగా నిర్మించిన కురుమ కుల సంక్షేమ సంఘ భవనాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల సంఘాల ఆత్మగౌరవానికి, సామాజిక ఐక్యతకు ఇలాంటి భవనాలు వేదికగా నిలుస్తాయని, ప్రజా సంక్షేమానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం:

అనంతరం చెన్నారావుపేట మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. మండలంలోని పదహారుచింతల, ఖాదర్ పేట, గొల్లపల్లి, జోజిపేట, నారాయణ తండా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజా పాలనలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

ప్రారంభించిన అభివృద్ధి పనులు:

పదహారుచింతలలో రూ. 6.5 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్

ఖాదర్ పేటలో రూ. 10 లక్షలతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన

గొల్లపల్లిలో బతుకమ్మ విగ్రహ ఆవిష్కరణ

జోజిపేట, నారాయణ తండాలో రూ. 15 లక్షల సీసీ రోడ్లు, రూ. 6.5 లక్షల వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఈ కార్యక్రమాల్లో పీసీసీ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సొసైటీ చైర్మన్లు, మాజీ ఎంపీపీ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, అధికారులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యాసంగిలో వరి సాగు చేయవద్దు..

ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలి ....

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం జిల్లాలో ప్రాథమిక అంచనాల ప్రకారం 17 మండలాల్లో కరువు ప్రభావం

యాసంగిలో సాగునీటి విడుదల ఉండదు.. త్రాగునీరు, పశువుల అవసరాలకే ప్రాధాన్యం

పశుగ్రాసం కొరత నివారణకు ముందస్తు ప్రణాళిక..

15 రోజుల్లో గడ్డి విత్తనాల పంపిణీ

ఎస్ఐఆర్ 2026లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తాం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6 చివరి గడువు

ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులు, ఎస్ఐఆర్ 2026, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, అక్టోబర్- 16: లోకల్ గైడ్ : ఖమ్మం జిల్లాలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా, చిరు ధాన్యాలు, పప్పుధాన్యాలు, తదితర ఆరుతడి పంటల సాగు వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని త్రాగునీరు, పశువుల అవసరాలకు వినియోగించాల్సి ఉన్నందున యాసంగిలో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల నుంచి సాగునీటి విడుదల ఉండదని స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి లతో కలిసి ఎల్‌నినో ప్రభావం, ఎస్ఐఆర్ 2026, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ముందస్తుగానే రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించామని తెలిపారు. జిల్లాలో 17 మండలాల్లో సాధారణం కంటే 20 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 17 మండలాల్లో కరువు పరిస్థితులు ఉండవచ్చని గుర్తించామని, వీటిలో 10 మండలాల్లో తీవ్ర కరువు, ఏడు మండలాల్లో సాధారణ కరువు పరిస్థితులు ఉన్నట్లు వివరించారు. గత వర్షాకాలంలో భూగర్భ జలమట్టం సుమారు 2.5 మీటర్ల లోతులో ఉండగా, ప్రస్తుతం 3.56 మీటర్ల లోతుకు పడిపోయిందని తెలిపారు. కామేపల్లి, ఎర్రుపాలెం, సత్తుపల్లి, ఏన్కూరు మండలాల్లో భూగర్భ జలాలు 5 నుంచి 10 మీటర్ల లోతుకు పడిపోయాయని పేర్కొన్నారు.ఇటీవల తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాల వల్ల కొంత మేర భూగర్భ జలాలు పెరిగినప్పటికీ, రాబోయే 15 రోజుల్లో జల మట్టాలు మరింత తగ్గే అవకాశం ఉందని తెలిపారు. గత వానాకాలంతో పోలిస్తే అధికారుల అవగాహన కార్యక్రమాల ఫలితంగా జిల్లాలో వరి సాగు విస్తీర్ణం సుమారు 90 వేల ఎకరాలు తగ్గి, ఇతర పంటలు వేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. బోరుబావులపై ఆధారపడి వరి సాగు చేసిన రైతులు కూడా ప్రస్తుతం నీటి కొరత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. రాబోయే వర్షాకాలం వరకు తగిన వర్షాలు కురిసే అవకాశాలు పరిమితంగా ఉన్నందున రైతులు యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు. కరువు పరిస్థితుల్లో గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం కింద అవసరమైన పనులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. గత కరోనా కాలంలో కల్పించిన ఉపాధి కంటే ఎక్కువ పనులను ప్రస్తుతం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రైతులు, కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీబీ-జీ రామ్‌జీ పథకం క్రింద భూగర్భ జలాల పెంపునకు ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, సామూహిక నీటి సంరక్షణ నిర్మాణాలు, వర్షపు నీటి సంరక్షణ గుంతలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. నీటి కాలువల్లో అడ్డంకులు, చెత్త, పిచ్చి మొక్కలను తొలగించడం వంటి పనులు చేపట్టాలని తెలిపారు. నీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను వినియోగించుకునే అవకాశం ఉన్నందున సత్తుపల్లి, వైరా ప్రాంతాల్లో సాధ్యమైనంత మేరకు చెరువులను నింపినట్లు కలెక్టర్ తెలిపారు. తుఫాను కారణంగా పాలేరు రిజర్వాయర్ లోకి వచ్చిన అదనపు నీటిని భక్త రామదాసు ఎత్తిపోతల పథకం సహా ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా వినియోగించుకుని చెరువులను నింపినట్లు వివరించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రజల త్రాగునీటి అవసరాలకు, పశువుల నీటి అవసరాలకు ప్రాధాన్యంగా వినియోగించాల్సి ఉంటుందని చెప్పారు. యాసంగి పంటలకు ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల నుంచి సాగునీటి విడుదల ఉండదని స్పష్టం చేశారు. రైతులు ఈ విషయాన్ని గుర్తించి అధిక నీరు అవసరమయ్యే పంటల సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. వైరాలో అందుబాటులో ఉన్న నీరు సుమారు 149 రోజులు, పాలేరులో నీరు సుమారు 99 రోజుల పాటు త్రాగునీరు అందించవచ్చని తెలిపారు. వచ్చే ఆగస్టు వరకు త్రాగునీటి సరఫరా కొనసాగించేందుకు పాలేరు రిజర్వాయర్‌ను మరో రెండు నుంచి మూడు విడతల్లో నింపాల్సి ఉంటుందని చెప్పారు. నాగార్జునసాగర్ నుంచి త్రాగునీటి అవసరాల కోసం నీటి కేటాయింపులు కోరుతూ ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ప్రజలు నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని, నీటి వృథా, విద్యుత్ వృథాను అరికట్టాలని సూచించారు. ఖరీఫ్ పంటలను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా ప్రయత్నిస్తుందని, పోలీస్, నీటిపారుదల, వ్యవసాయ శాఖల సమన్వయంతో అందుబాటులో ఉన్న నీటిని అవసరమైన ప్రాంతాలకు చేరేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.జిల్లాలోని సుమారు ఐదు లక్షల పశువులకు అవసరమైన నీరు, పశుగ్రాసం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే ఆగస్టు వరకు అవసరమైన పశుగ్రాసం సుమారు 7.5 లక్షల మెట్రిక్ టన్నులు కాగా, ప్రస్తుతం జిల్లాలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉందని చెప్పారు. 12 మండలాల్లో పశుగ్రాసం కొరత ఉండగా, ఏడు మండలాల్లో తీవ్ర కొరత ఉన్నట్లు తెలిపారు.పశుగ్రాసం కొరత మరో ఐదు నెలల తర్వాత తీవ్రంగా ఎదురయ్యే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. లోటు ఉన్న మండలాల్లో పాడి రైతులను గుర్తించి పశుగ్రాస విత్తనాలు అందిస్తామని, విత్తనాలు నాటిన రెండు నెలల్లో పశుగ్రాసం అందుబాటులోకి వచ్చేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. రాబోయే 15 రోజుల్లో రైతులకు గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తామని వెల్లడించారు.నీటి కొరత పరిస్థితుల్లో అక్రమంగా నీటిని వినియోగించడాన్ని సహించబోమని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో లీకేజీలు, బహిరంగ కనెక్షన్ల ద్వారా నీటి వృథాను అరికడతామని చెప్పారు. ఖాళీ ప్లాట్లకు ఇచ్చిన మిషన్ భగీరథ కనెక్షన్లను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కనెక్షన్లపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.గత ఏడాదితో పోలిస్తే గత నెలలో విద్యుత్ డిమాండ్ సుమారు 60 శాతం, ఈ నెలలో సుమారు 80 శాతం పెరిగిందని తెలిపారు. వ్యవసాయ సంబంధిత ఫీడర్ల నుంచి విద్యుత్ డిమాండ్ అధికంగా వస్తోందని, అందుబాటులో ఉన్న వనరులతో సాధ్యమైనంత మేరకు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుత పరిస్థితులపై వాస్తవ పరిస్థితులను వివరించి ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. రుణాల రీషెడ్యూల్ అంశం విధానపరమైన నిర్ణయమని, దీనిపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ఎస్ఐఆర్ 2026పై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు సంబంధించి మొత్తం 1,74,519 నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. వీటిలో 1,322 నోటీసుల పంపిణీ పెండింగ్‌లో ఉందని, ఆన్‌లైన్‌లో వివరాలు సమర్పించినప్పటికీ నోటీసులు అందని వారికి కూడా నోటీసులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు సుమారు 1.60 లక్షల మంది ఓటర్లకు నిబంధనల ప్రకారం విచారణ ప్రక్రియ నిర్వహించామని, వారిలో 1,44,206 మందిని తుది ఓటరు జాబితాలో చేర్చేందుకు అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. మిగిలిన విచారణ ప్రక్రియ కొనసాగుతోందని, నవంబర్ నాటికి ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ తుది ఓటరు జాబితాలో చోటు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నల్గొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు 30,727 మంది పట్టభద్రులు ఓటరు నమోదుకు దరఖాస్తులు సమర్పించారని కలెక్టర్ తెలిపారు. గత 2024 ఎన్నికల్లో మొత్తం 83,879 మంది ఓటర్లు నమోదయ్యారని, ఈసారి కనీసం రెండు లక్షల మంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకున్నవారు కూడా ప్రస్తుత ప్రక్రియలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. పట్టభద్రులు నవంబర్ 6లోగా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుకు డిగ్రీ సర్టిఫికెట్ జతచేయాలని, సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో లేదా బూత్ స్థాయి అధికారుల వద్ద దరఖాస్తులు సమర్పించవచ్చని చెప్పారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10, 2026 వరకు అభ్యంతరాలు స్వీకరించే సమయం ఉంటుందని తెలిపారు. నకిలీ ధ్రువపత్రాలకు సంబంధించి ఎవరైనా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ రైతులకు వీలైనంత సహకారం అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల నుంచి విడుదల చేసే నీరు అవసరమైన రైతులకు చేరేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. యాసంగి పంటలకు సాగునీటి విడ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చుంచుపల్లి రాంరెడ్డి

పార్లమెంట్,రాష్ట్రపతి భవన్ ను సందర్శించిన తపస్ ఉపాధ్యాయులు

నారాయణపేట అక్టోబర్ 16: నారాయణపేట జిల్లాకు చెందిన తపస్ ఉపాధ్యాయులు బృందం శుక్రవారం ఢిల్లీలో పార్లమెంట్ , రాష్ట్రపతి భవన్ ను విహార యాత్రలో భాగంగా సందర్శించారు. మా విన్నపాన్ని మన్నించి 44 మంది ఉపాధ్యాయులకు భారత పార్లమెంటు, రాష్ట్రపతి భవన్ సందర్శన కొరకు మీ వంతుగా సహాయ సహకారం అందించి అనుమతి ఇప్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు పగడాకుల శ్రీనివాసులు,ఎంపి డి కే అరుణమ్మ కు తపస్ నారాయణ పేట జిల్లా పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

107 వ రోజు లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'

నారాయణపేట అక్టోబర్ 16 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ము లో భాగంగా శుక్రవారం నాటికి 106 రోజులకు చేరింది.లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది.పళ్ళ అంజి,వత్తుగుండ్ల అంజి అన్నదానం స్పాన్సర్ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారా యణ స్వామి చౌరస్త వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ సీటు సాధించిన అనూషను అభినందించిన ఎస్పీ వినీత్

నారాయణపేట అక్టోబర్ 16: నారాయణపేట జిల్లా దామరగిద్ద గ్రామం, మండలానికి చెందిన ఎం. అనూష ఎంబీబీఎస్ వైద్య విద్యలో సీటు సాధించి, వికారాబాద్‌లోని వైద్య కళాశాలలో ప్రవేశం పొంది న సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ను శుక్రవారం ఎస్పీ కార్యా లయంలో మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అనూషను అభినందించి, స్వీట్స్ తినిపించి ఆమెకు శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీ యమని, అనూష తన తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాలలో చేరిన తర్వాత క్రమశిక్షణతో చదువుతూ, మంచి ప్రతిభ కనబరిచి మెరిట్ సాధించాలని సూచించారు. భవిష్యత్తు లో పీజీ వైద్య విద్యలో కూడా మంచి ర్యాంకు సాధించి, మరోసారి మెరిట్ ద్వారా సీటు పొందేలా కృషి చేయాలని ప్రోత్సహించా రు.విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దే శించుకొని, వాటిని సాధిం చేందుకు నిరంతరం శ్రమిం చాలని ఎస్పీ సూచించారు. విద్య ద్వారానే జీవితాల్లో మార్పు వస్తుందని, మంచి విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాల ఆశయాలను నెరవేర్చ డంతో పాటు సమాజానికి సేవ చేసే అవకాశాన్ని పొందవచ్చని తెలిపారు. చదువుకు సంబంధించి అనూషకు ఎలాంటి సహ కారం అవసరమైనా తనను సంప్రదించవచ్చని, తగిన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఎస్పీ హామీ ఇచ్చారు.విద్యార్థులు తమ అవకాశాలను సద్వి నియోగం చేసుకొని, కష్టప డి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్షిం చారు. అనూష బ్రదర్ కానిస్టేబుల్ అరుణ్ కూడా ఉన్నారు.

సరస్వతి దేవి దర్శనమిచ్చిన అమ్మవారు

నారాయణపేట అక్టోబర్ 16: నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అంబ భవాని మందిర్ ఎస్ ఎస్ కె సమా జము ధ్రువ పేట నారాయ ణపేట వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారు శుక్రవారం సరస్వతీ దేవిగా దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సెలవుల్లో ఇళ్ల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి ఎస్పీ డాక్టర్ వినీత్

ఖాళీ ఇళ్లలో చోరీలు జరగకుండా ప్రత్యేక పోలీస్ గస్తీ

నారాయణపేట అక్టోబర్ 16: దసరా పండుగ సెలవుల నేపథ్యంలో ప్రజలు తమ స్వగ్రామాల కు, బంధువుల ఇళ్లకు వెళ్లే సమయంలో ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగ కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, జర భద్రంగా ఉండాలని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ జిల్లా వ్యాప్తంగా పోలీస్ గస్తీని ముమ్మరం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లే ముందు తలుపులు, కిటికీలకు పటిష్టమైన తాళాలు వేయాలని, వెనుక తలుపులు, బాల్కనీలను కూడా తనిఖీ చేసుకోవాలని సూచించారు. బంగారు ఆభరణాలు, నగదు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని కోరారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లే విషయాన్ని నమ్మకమైన పొరుగువారికి తెలియజేయడంతో పాటు, ఎక్కువ రోజుల పాటు ఇంట్లో ఎవరూ ఉండని సందర్భంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు, భద్రతా అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ప్రయాణ వివరాలు, ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా వెల్లడించవద్దని సూచించారు. ఇంటి తాళాలను బయట కనిపించే ప్రదేశాల్లో ఉంచకూడదని స్పష్టం చేశారు.ఇంటి నుంచి బయలుదేరే ముందు అవసరం లేని విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయాలని, గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్‌ను మూసివేయాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు, కార్లను సురక్షితమైన ప్రదేశాల్లో పార్క్ చేసి, హ్యాండిల్ లాక్‌తో పాటు ఇతర భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు.దసరా సెలవుల సమయంలో ఇళ్లలో చోరీలు, ద్విచక్ర వాహనాల దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం కోసం డయల్ 112కు లేదా 24 గంటలు అందుబాటులో ఉండే పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670399 ఫోన్ చేయాలని సూచించారు. దసరా పండుగ సెలవులను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు భద్రత పై ప్రత్యేక దృష్టి సారించాలి

అదనపు కలెక్టర్ శ్రీను.

నారాయణపేట అక్టోబర్ 16: జిల్లాలో రోడ్డు ప్రమా దాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, రహదారులపై ప్రజలకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారం, అత్యవసర వైద్య సేవల మెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులు సమ న్వయంతో చర్యలు చేప ట్టాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో రోడ్ సేఫ్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ పరిధిలోని రహదారులపై విస్తరించిన చెట్ల కొమ్మలను తొలగించి, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. రహదారులపై అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ సూచికలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకుసూచించారు. ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణను పటిష్టం చేయడంతో పాటు, నో-పార్కింగ్ ప్రాంతాల్లో వాహనాల నిలుపుదలను నియంత్రించాలన్నారు. బస్టాండ్‌లు, బస్‌స్టాప్‌లు లేని ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లోని మెడికల్ కాలేజీ ప్రవేశ మార్గాల్లో చెట్ల కొమ్మలు, ఇతర అడ్డంకులు లేకుండా చూడాలని, అంబులెన్సుల రాకపో కలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జాతీయ రహదారులు, గ్రామీణ రహదారులపై ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను గుర్తించి తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో నో-హార్న్ జోన్‌లు, నో-స్మోకింగ్ జోన్‌లు తదితర భద్రతా నిబంధన లపై అవగాహన కల్పించాల న్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని సంబంధిత శాఖలకు సూచించారు.రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో అత్యవసర వైద్య సహాయం అందేలా అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్సా సదుపాయాలను సమీక్షించాలని సూచించా రు. పీఎం రాహాట్ పథకా నికి సంబంధించిన మార్గద ర్శకాలపై సంబంధిత అధికారులు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలు, ప్రమాద బాధితులకు అందించే చికిత్స, అంబులెన్స్ సేవల లభ్యతపై సంబంధిత వైద్యాధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించి న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు, రోడ్లుభవనాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయా లని తెలిపారు. ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా అన్ని శాఖలు బాధ్యతా యుతంగావ్యవహరించాలని సూచించారు. కాగా సమావేశ ప్రారంభంలో ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణయ్య గత సమావేశం లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బీ, ఆర్టీవో, పోలీసు, మున్సిప ల్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ పై పవర్ పాయింట్ ప్రజంటే షన్ ద్వారా చూపించారు. ఆయా బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణ కు అవసరమైన చర్యలు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లువివరించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా ఆస్పత్రుల సమస్వ య కర్త డాక్టర్ మల్లికార్జు న్,ఆర్టీవో మున్నీ, పీ ఆర్ ఈ ఈ అశోక్ కుమార్, డీ ఈ ఓ గోవింద రాజులు, ఆర్టీసీ డిపో మేనేజర్ యాకన్న, ఆర్ అండ్ బీ ఏ.ఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనకు జనగణన కీలకం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనకు జనగణన కీలకమని,2వ దశ జనాభా గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సాంకేతిక సహాయకులు,ఛార్జ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు,ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య,డివైఎస్ఓ రాజేందర్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జనగణన కార్యకలాపాలను డిజిటల్ విధానంలో సమర్థవంతంగా నిర్వహించడం,ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించడం,ప్రజలకు అందించే సంక్షేమ పథకాల రూపకల్పనకు అవసరమైన గణాంకాలను సిద్ధం చేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.జనగణన మొదటి దశలో భాగంగా గృహాల జాబితా తయారీ,గృహాల వివరాలు,కుటుంబ సభ్యుల సంఖ్యకు సంబంధించిన వివరాలను సేకరించడం జరిగిందని,2వ దశలో ప్రతి కుటుంబానికి సంబంధించి మొత్తం 40ప్రశ్నల ద్వారా అవసరమైన సమాచారాన్ని సేకరించవలసి ఉంటుందని తెలిపారు.త్రాగునీటి సరఫరా,కిరోసిన్ వినియోగం,పక్కా ఇళ్ల వివరాలు తదితర అంశాలపై ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని,సేకరించిన సమాచారం ఆధారంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు రూపొందించడంతో పాటు గృహ నిర్మాణం,మౌలిక సదుపాయాలు,ప్రజా సేవల అభివృద్ధికి సంబంధించిన విధానాలను రూపొందించవచ్చని తెలిపారు.ప్రతి ఎన్యుమరేటర్‌కు ప్రశ్నలపై పూర్తి అవగాహన ఉండాలని,ప్రజలకు సందేహాలు ఉంటే నివృత్తి చేస్తు సరైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు.తొలిసారిగా జనగణన ప్రక్రియను డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు,ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు.క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లు మొబైల్ యాప్ ద్వారా సమాచారాన్ని నమోదు చేయనున్నట్లు తెలిపారు.జనాభా గణనకు సంబంధించి 2027మార్చి 1ని సూచన తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు.జనగణనలో భాగంగా15రోజుల పాటు స్వీయ గణనకు అవకాశం కల్పించడం జరుగుతుందని,స్వీయ గణన ద్వారా వివరాలు నమోదు చేసిన వారికి ప్రత్యేకంగా కేటాయించిన ఎస్ఈఐడి ఆధారంగా ముందుగా నమోదు చేసిన సమాచారాన్ని పరిశీలించవచ్చని,అనంతరం ఎన్యు మరేటర్ సంబంధిత కుటుంబాన్ని సందర్శించి,నమోదు చేసిన వివరాలను ధ్రువీకరించి,అవసరమైన సవరణలు చేస్తారని తెలిపారు.ఇంటి వద్దకు వెళ్లి వివరాలు సేకరించే ఎన్యుమరేటర్‌తో పాటు సూపర్‌వైజర్,ఛార్జ్ అధికారి స్థాయిలో పర్యవేక్షణ ఉంటుందని శిక్షణలో వివరించారు.నమోదైన జర్న్యాయాదృచ్ఛికంగా 20శాతం వివరాలను తనిఖీ చేస్తారని,ఛార్జ్ అధికారులు తమ లాగిన్‌ల ద్వారా సంబంధిత సమాచారాన్ని పరిశీలించి తప్పులను గుర్తించాలని నూచించారు.ఎన్యుమరేటర్ల జనగణనలోని ప్రతి ప్రశ్నను పూర్తిగా అర్థం చేసుకొని,ప్రజలకు స్పష్టంగా వివరించాలని,15రోజుల స్వీయ గణన వ్యవధిలో ఎక్కువ మంది ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.శిక్షణలో ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని,క్షేత్రస్థాయి విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన విషయాలను పూర్తిగా నేర్చుకోవాలని తెలిపారు. జనగణనలో ఇండ్లు లేని వ్యక్తులతో సహా అర్హులైన ప్రతి వ్యక్తి వివరాలు నమోదు అయ్యేలా చూడాలని,పునఃపరిశీలన సమయంలో మరణాలు తదితర మార్పులను నిబంధనల ప్రకారం నవీకరించాలని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ రాష్ట్ర కన్సల్టెంట్ కె కృష్ణయ్య,మాస్టర్ ట్రైనర్ శరణ్య లు సాంకేతిక సహాయకులు,ఛార్జ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.

నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపునకు లక్కీ డ్రా..

లోకల్ గైడ్ అక్టోబర్ 16 : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మునిసిపల్ కేంద్రంలో నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపు ప్రక్రియ పూర్తి జిల్లా అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపునకు లక్కీ డ్రా ప్రక్రియ పూర్తయిందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో లక్కీ డ్రా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 41 బార్ల ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా, అందులో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఒక బార్‌కు అవకాశం కల్పించారు. దీనికి సంబంధించి సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు స్వీకరించగా, మొత్తం 331 దరఖాస్తులు అందాయి. వీటికి నిర్వహించిన లక్కీ డ్రాలో కొలగాని ప్రమీల భర్త రాములు టోకెన్ నెంబర్.305 నకు బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపునకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జలగం రాకేష్

భక్తులకు అన్నప్రసాదం పంపిణీ.. సద్దుల బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) : సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకుని చింతల్‌లోని భగత్ సింగ్ నగర్‌లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ దుర్గామాత పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జలగం రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి దుర్గామాతఆశీస్సులుపొందారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పండుగల సందర్భంగా ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అన్నదానం ద్వారా ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడంతో పాటు సేవాభావం, మానవత్వం, సోదరభావం వెల్లివిరుస్తాయని తెలిపారు.సద్దుల బతుకమ్మపండుగతెలంగాణసంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ రాష్ట్ర ప్రజలందరిలో ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. జై శ్రీ దుర్గామాత.. జై బతుకమ్మ.. జై తెలంగాణ!

ప్రమాదంలో గాయపడిన టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ ను పరామర్శించిన ప్రొ. కోదండరాం

నర్సంపేట లోకల్ గైడ్ అక్టోబర్ 16 : ద్విచక్ర వాహన ప్రమాదంలో కాలు విరిగి ఆపరేషన్ చేయించుకుని ఇంటికే పరిమితమైన వరంగల్ జిల్లా టీజేఎస్ అధ్యక్షుడు షేక్ జావిద్ ను శుక్రవారం రాష్ట్ర టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పరామర్శించారు. ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేష్ తదితర నాయకులు ఉన్నారు.

కొంపల్లిలో ఏఐఆర్ఓ ఎసెన్షియల్స్ ఉ హెల్త్ హబ్ ప్రారంభం

ప్రారంభించిన సినీ నటి నభా నటేష్.. ఒకే వేదికపై ఆరోగ్య, వెల్నెస్ సేవలు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) : నగరంలోని కొంపల్లిలో ఏర్పాటు చేసిన ఏఐఆర్ఓ ఎసెన్షియల్స్ ఉ హెల్త్ హబ్‌ను ప్రముఖ టాలీవుడ్ నటి నభా నటేష్ శుక్రవారం ప్రారంభించారు. ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు, తాజా పండ్లు, కూరగాయలు, వెల్నెస్ ఉత్పత్తులు, ముందస్తు ఆరోగ్య పరీక్షలు, ఫార్మసీ సేవలను ఒకే వేదికపై అందించడమే ఈ కేంద్రం లక్ష్యం. ఏఐఆర్ఓ వ్యవస్థాపకుడు కుమారస్వామి రెడ్డి మారూరి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కేంద్రం 'ఆహారమే ఔషధం' అనే నినాదంతో పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఏఐఆర్ఓ ఎసెన్షియల్స్, ఏఐఆర్ఓ హెల్త్, ఏఐఆర్ఓ ఫార్మసీ, కాంపౌండింగ్ ఫార్మసీ, ఇ-మెడ్, డ్రింక్ ఏఐఆర్ఓ వంటి ఆరు విభాగాల ద్వారా వివిధ ఆరోగ్య, పోషకాహార సేవలను అందించనున్నారు.ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు కుమారస్వామి రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని మరింత చేరువ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. మెరుగైన పోషకాహారం, ముందస్తు ఆరోగ్య పరీక్షలు, అవగాహనతో కూడిన జీవన విధానం ఆరోగ్య సంరక్షణలో కీలకమని పేర్కొన్నారు. నటి నభా నటేష్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు, వెల్నెస్ ఉత్పత్తులు, ఆరోగ్య సేవలను ఒకేచోట అందించడం అభినందనీయమన్నారు.ప్రారంభోత్సవం సందర్భంగా ఉచిత కుటుంబ ఆరోగ్య పరీక్షలను అందించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. అలాగే రూ.2,000 లేదా అంతకంటే ఎక్కువ కొనుగోళ్లు చేసే వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్‌లో భాగంగా ఇద్దరు విజేతలకు ఐఫోన్ డ్యూయో గెలుచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెన్న

వికారాబాద్ కాంగ్రెస్ ఇన్చార్జిగా ఎంపీ మల్లు రవికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో : రాబోయే గ్రాడ్యుయేట్ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల నేపథ్యంలో వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిగా నియమితులైన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మల్లు రవి శుక్రవారం వికారాబాద్‌కు విచ్చేసారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. తదనంతరం మీడియా సమావేశంలో నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎంపీ మల్లు రవి గారు మాట్లాడుతూ... గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయనికి లక్ష్యంగా ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, నిరుద్యోగులు మరియు పట్టభద్రుల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు జడ్పిటిసిలు, మాజీ డి సి సి బి డైరెక్టర్ వికారాబాద్ నియోజకవర్గ ముఖ్య నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హత గల ప్రతి ఓటరు వివరాలు జాబితాలో ఉండాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు జాబితాలో ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 2,3,18వార్డులలోని పోలింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఈనెల15,16లలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని,వలస,డబుల్,మృతి చెందిన ఓటర్ల వివరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం జాబితా నుండి తొలగించినట్లు తెలిపారు.ఈ క్రమంలో అర్హత గల ఓటర్ల వివరాలు తొలగించినట్లయితే సంబంధిత వ్యక్తుల నుండి ఫారం6 ద్వారా దరఖాస్తు స్వీకరించి,వివరాలను పరిశీలించి జాబితాలో నమోదు చేయనున్నట్లు తెలిపారు.అక్టోబర్ 1నాటికి 18సంవత్సరాలు పూర్తి చేసుకుని అర్హత గల ఓటర్ల వివరాలు జాబితాలో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వలస,డబుల్,మృతి చెందిన వారి వివరాల తొలగింపునకు ఫారం7 ద్వారా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మ్యాపింగ్ కాని,అనమలిస్ జాబితాలోని దాదాపు1లక్ష 70వేల మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయగా 1లక్ష 64వేల మంది నుండి ధ్రువపత్రాలు స్వీకరించినట్లు తెలిపారు.జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని,నిర్ణీత గడువులోగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు.జాబితాలో అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఉండాలని,అనర్హుల వివరాలు ఉండకూడదని,ప్రత్యేక శిబిరాల తేదీలలో బూత్ స్థాయి అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారని,ఓటర్లకు ఏమైనా సందేహాలు,సమస్యలు ఉన్నట్లయితే సంప్రదించి పరిష్కరించుకోవాలని తెలిపారు.దరఖాస్తు ఫారాలు,నోటీసులకు సంబంధించి ధృవపత్రాలను అందించవచ్చని తెలిపారు.ముసాయిదా జాబితాపై ఎవరికైనా అభ్యంతరాలు,ఫిర్యాదులు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి అవసరమైన పోలీస్,రెవెన్యూ,విద్యుత్ సంబంధిత శాఖల అనుమతులు నిబంధనల ప్రకారం జారీ చేయనున్నట్లు తెలిపారు.బతుకమ్మ,దసరా పండుగను ప్రజలందరు సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు.అనంతరం బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 25,12,13 వార్డుల్లోని పోలింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ కృష్ణ తో కలిసి సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు: తాండూరులో ఘనంగా సైకిల్ ర్యాలీ

లోకల్ గైడ్ తాండూరు:వికారాబాద్ జిల్లా బ్యూరో: : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు తాండూరు పట్టణంలో శుక్రవారం సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాజేష్ మీనా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాండూరు డీఎస్పీ శ్రీ నర్సింహయ్య గారితో పాటు తాండూరు డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ సైకిల్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక ఇంద్రాచౌక్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ సెయింట్ మార్క్స్ స్కూల్ వరకు ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శ్రీ రాజేష్ మీనా గారు మాట్లాడుతూ... విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడానికే ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ రక్షణలో, సమాజ రక్షణలో పోలీసులు అందించిన అమూల్యమైన సేవలను ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో పాటు పోలీస్ శాఖ పట్ల గౌరవభావాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ చేస్తున్న కృషికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూరు డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నివో ప్రభావం వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజలు తాగునీరు వ్యవసాయం విద్యుత్తు తదితర అంశాల్లో ఇబ్బందులు ఏర్పడకుండా సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించుకోవాలి

రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శిక్షణ శాఖల కార్యదర్శి, ఎల్ నీ ఓ పరిస్థితులపై ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి హరి చందన.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : ఎల్ నినో ప్రభావం వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రజలు తాగునీరు,వ్యవసాయం,విద్యుత్ తదితర అంశాలలో ఇబ్బందులు ఏర్పడకుండా సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ శాఖల కార్యదర్శి , ఎల్ నినో పరిస్థితులపై ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారిగా నియమితులైన దాసరి హరిచందన అన్నారు. ఎల్ నినో దృష్ట్యా తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, ఇందులో భాగంగా రానున్న నాలుగైదు నెలలకు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు ఇచ్చేలా సూక్ష్మస్థాయి ప్రణాళికలు రూపొందించాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్లను ఆమె కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ఎల్ నినో ప్రభావం వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లాలైన నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలలో ప్రస్తుతం వ్యవసాయ పంటల పరిస్థితి, సాగునీరు, తాగునీరు, విద్యుత్, భూగర్భ జలాలపై మూడు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.డిసెంబర్ చివరి నాటికి ఎల్ నినో ప్రభావం తారస్థాయికి చేరే అవకాశం ఉందని, ఇప్పటికే జిల్లాలలో సగం ప్రాంతాలలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని , దీనివల్ల వ్యవసాయం, భూగర్భ జలాలు ,తాగునీరు, విద్యుత్తు,తదితర రంగాలపై తీవ్ర ప్రభావం పడనున్నదని తెలిపారు.ఎల్ నినో పరిస్థితులలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ, మున్సిపల్ పట్టణాలలో ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించి నీటిని పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని , ఇందులో భాగంగా ప్రస్తుతం ఆయా జిల్లాలలో రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీరు, రిజర్వాయర్ల ద్వారా చివరి గ్రామం వరకు, చివరి ఇంటి వరకు తాగునీటిని ఎలా అందించాలో జిల్లా కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించాలని , అలాగే ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాలతో పాటు, తర్వాత అందుబాటులో ఉండే భూగర్భ జలాలు, ప్రస్తుతం ఉన్న బోర్ల నుండి నీటిని ఎలా నిలువ ఉంచుకోవాలి ,గ్రామాల్లో నీటిని నిలువ ఉంచుకునేందుకు ఎన్ని వనరులు అందుబాటులో ఉన్నాయో, ఎన్ని వాటర్ ట్యాంకులు పని చేస్తున్నాయో గ్రామాల వారీగా ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. రబీలో రైతులు వరి వేయకుండా తక్కువ నీటి వనరులతో పండించే పంటలు వేసేలా అవగాహన కల్పించాలని, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని కలెక్టర్లతో కోరారు. ఎల్ నినోలో పశువుల పశుగ్రాసానికి, తాగునీటికి ఇబ్బంది పడకుండా ప్రతి గ్రామం వారిగా పశుగ్రాసంతో పాటు, నీటి వనరులను ముందే గుర్తించాలని చెప్పారు. విద్యుత్ అధిక వినియోగం చేసే ప్రాంతాలు, ట్రిప్ నష్టాలు అన్నిటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ను ఆదా చేయడంపై ప్రణాళిక రూపొందించాలని, సోలార్ విద్యుత్తును వినియోగించుకునేలా, సోలార్ బ్యాటరీ, సోలార్ మోటార్ల వినియోగం ,సూర్యగృహ వంటి సోలార్ విద్యుత్ వధకాల వినియోగం పై రైతులు, ప్రజలకు తెలియజేయాలని, గ్రామాలలో స్థానిక సర్పంచుల ద్వారా రైతులకు విస్తృతంగా తెలియజేసి ప్రోత్సహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో భూగర్భ జలాలు లేనప్పటికీ ప్రజలకు నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భూగర్భ జలాలను పెంపొందించేలా వి బి జి రాంజీ కింద పెద్ద ఎత్తున నీటి సంరక్షణ పనులను చేపట్టాలని, అలాగే మున్సిపాలిటీలలో వృధా నీటిని వినియోగించుకునేందుకు ప్రణాళికలు రూపొందించాలని, ప్రతి గ్రామంలో మ్యాజిక్ సోక్ పిట్లు, కమ్యూనిటీ సోక్ ఫిట్లు ,నీటి నిల్వ కట్టడాలు చేపట్టాలని , ప్రతి గ్రామంలో నీటి భద్రతకు వనరులను సృష్టించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వి బి జి రాంజీ కింద కూలీలు పని చేసే చోట తగినంత తాగునీరు,ఓ ఆర్ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స సౌకర్యాలు, నీడ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. ఎల్ నినో ప్రభావం వలన ప్రజలు ఆనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రైతు నీరు ,విద్యుత్తు పొదుపు చేసే విధంగా అవగాహన కల్పించాలని, రబీలో సూక్ష్మ సేద్యం ద్వారా తుంపర ,బిందు సేద్యం చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని, రానున్న డిసెంబర్, జనవరిలో పరిస్థితి ఇంకా తీవ్రతరంగా ఉండే అవకాశం ఉందని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించాలని ఆమె ఆదేశించారు . మండల ప్రత్యేక అధికారులు ప్రతివారం మండలంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ఎల్ నినో పరిస్థితులపై సమీక్షించి, ఎల్ నినో పరిస్థితులు ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి ప్రణాళిక రూపొందించాలని, దీని ఆధారంగా మండల స్థాయి, అలాగే జిల్లా స్థాయి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ,సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి లు వారి జిల్లాలలో ఎల్ నినో ప్రభావం, వ్యవసాయం,పంటల పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్, తాగునీరు, పశుగ్రాసం, నీటిపారుదల, తదితర అంశాలపై ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ, ప్రత్యామ్నాయ ప్రణాళికల పై ప్రత్యేక అధికారికి వివరించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా 34 శాతం తక్కువ వర్షపాతం నమోదయిందని, 7 మండలాలలో సాధారణ వర్షపాతం ఉందని, ఎల్ నినో వల్ల భూగర్భ జలాలు ,తాగునీరు, వ్యవసాయంపై ప్రభావం ఎక్కువగా ఉందని, రైతుల వరివేయకుండా ఉద్యాన పంటలు, పెసర్లు, కందులు వేసేలా అవగాహన కల్పించామని, వివిజి రాంజీ కింద వాననీటి సంరక్షణ కట్టడాలను చేపడుతున్నామని ,రబీలో పెసర్లు, ఉలవలు వంటివి పండించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని , తక్కువ నీటితో పంటలు పండించేందుకు అవసరమైన స్ప్రింక్లర్లు,డ్రిప్ పరికరాలు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదిస్తున్నామని, అలాగే రైతు ఉత్పత్తి సంస్థలకు నిధులు కేటాయిస్తే వీటిని ప్రోత్సహించవచ్చని తెలిపారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, సూర్యాపేట అదనపు కలెక్టర్ హరి సింగ్, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలినా చింగ్థియాన్ మావి, అన్ని జిల్లాల వ్యవసాయ , ఉద్యాన,భూగర్భ జల , విద్యుత్ ,మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ,నీటిపారుదల శాఖల అధికారులు ,ఇతర అధికారులు హాజరయ్యారు .

ఎల్ఈఓ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు యాసంగిలో ఎట్టి పరిస్థితుల్లో వరి పెట్టవద్దు.

రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణల శాఖ కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎల్ఈఓ ప్రత్యేక అధికారి దాసరి చందన.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : ఎల్ నినో పరిస్థితిలను దృష్టిలో ఉంచుకొని రైతులు యాసంగిలో ఎట్టి పరిస్థితులలో వరి వేయవద్దని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖల కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎల్ నినో ప్రత్యేక అధికారి దాసరి హరిచందన అన్నారు .వ్యవసాయం, పంటలు తాగునీరు, విద్యుత్ తదితర అంశాల పై ఎల్ ని నో ప్రభావం పైఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్షించే నిమిత్తం శుక్రవారం ఆమె నల్గొండ జిల్లాకు వచ్చారు. సమీక్ష అనంతరం ఆమె కనగల్ మండలం, శేరి లింగోటం వద్ద నీరు లేక ఎండిపోయిన వరి ,పత్తి పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా శేరి లింగోటం గ్రామానికి చెందిన వరి, పత్తి రైతులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు.ఎల్ నినో ప్రభావం వల్ల వానాకాలం సరైన వర్షాలు రావని, అందువల్ల రైతులు వరి పంట సాగు చేయవద్దని వ్యవసాయ అధికారులు, జిల్లా యంత్రాంగం పదేపదే రైతులకు చెప్పినప్పటికి జిల్లాలోని అనేక ప్రాంతాలలో వరి సాగు చేయడం జరిగిందని అన్నారు. వరి పంట చేతికొచ్చే దశలో భూగర్భ జలాలు లేక వరి పంటలు ఎండిపోతున్నాయని, అలాగే పత్తి పంటలు కూడా ఎండిపోతున్నాయని, దీనివల్ల రైతులకు నష్టం కలుగుతుందని అన్నారు. ఎల్ నినో వల్ల ఎక్కువనీరు అవసరం అయ్యే పంటలు వేస్తే భూగర్భ జలాల అధిక వినియోగంతో పాటు, విద్యుత్ వినియోగం కూడా తిరుగుతుందని, అంతేకాక ఏదో కారణం చేత పంట చేతికి రాకపోతే రైతు తీవ్రంగా నష్టపోవలసి వస్తుందని, ఈ విషయాలన్నీ సొంతంగా అనుభవించిన రైతులు తోటి రైతులకు వారి అనుభవాలను తెలియజేయాలని, మరో రైతు నష్టపోకుండా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యాసంగిలో జిల్లా రైతులు బోర్లు, బావుల కింద ఎట్టి పరిస్థితులలో వరి వేయవద్దని, దీనివల్ల అన్ని రకాల ఇబ్బందులు ఏర్పడతాయని చెప్పారు. ఇదే విషయాలు తోటి రైతులతో పాటు, ఇతర ప్రాంతాల రైతులకు కూడా తెలియజేసి వారు నష్టపోకుండా చూడాలని కోరారు. తక్కువ నీరు అవసరమయ్యే స్వల్పకాలిక పంటలను సాగు చేసుకునేందుకు ప్రభుత్వం విత్తనాలు,ఇతర సహకారం అందిస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ,ఉద్యాన శాఖ అధికారి శేఖర్, ఏఈవోలు ,ఇతరులు ఉన్నారు.

పెండింగ్ పనులను వేగవంతం చేయాలి

-- ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమీక్ష

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి



(లోకల్ గైడ్ షాద్ నగర్) : నియోజకవర్గ అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని,వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల అవసరాలను గుర్తించి వాటికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం దృష్టి సారిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, శేఖర్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, రమేష్, రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, జాకారం శేఖర్, శ్రీధర్, ఆర్డీఓ సరిత, నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

మరణంలోను ఇద్దరు అందులకి చూపునిచ్చిన ఇరుముల్ల శ్రీనివాస్...

బెల్లంపల్లి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఇరుముల్ల శ్రీనివాస్(40) అనారోగ్యంతో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మరణించగా జనహిత సేవా సమితి ప్రచార కార్యదర్శి నేత్రదాన కమిటీ బాద్యులు డోలి సుకుమార్ కుటుంబ సభ్యులకు నేత్రదానం గురించి వివరించారు.నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం చేయడానికి ముందుకు రావడంతో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎల్ వి ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ ప్రదీప్ నేత్రదానంలో భాగంగా కార్నియా స్వీకరించారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు ఇరుముల్ల శ్రీనివాస్ మృతి బాధాకరమని దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు కుమారులు ఇరుముల్ల జోషువా,సురేష్,సోదరుడు ఇరుముల శేఖర్ కుటుంబ సభ్యులు నేత్ర దానం ద్వారా ఇద్దరి అందులకి చూపునివ్వాలని నేత్ర దానానికి ముందుకు రావడం అభినందనీయం అని,వీరి స్ఫూర్తితో ప్రజలందరు మరణానంతరం నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలని అన్నారు.జనహిత సేవా సమితి ద్వారా 25వ నేత్రధాన కార్యక్రమం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొక్కుల రామ్మూర్తి,మాజీ కౌన్సిలర్ చిట్యాల మధు,ఆకుల వేణు జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపల్లి విజయకుమార్,ప్రచార కార్యదర్శి డోలి సుకుమార్,ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

సంప్రదాయ పూల పండుగలో పాల్గొన్న అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐపీఎస్

గండిపేట, అక్టోబర్ 16 (లోకల్ గైడ్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శుక్రవారం రాజా బహద్దూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ (ఆర్‌బీపీఆర్‌ఆర్ టీజీపీఏ)లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అకాడమీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జరిగిన ఈ వేడుకల్లో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐపీఎస్ పాల్గొని వేడుకలను ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అకాడమీ మహిళా అధికారులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి, గుమ్మడి, మందార తదితర పూలతో అలంకరించిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిలాష బిస్త్ మహిళా అధికారులు, సిబ్బందితో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. సంప్రదాయ దుస్తుల్లో మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి తెలంగాణ జానపద గీతాలు ఆలపిస్తూ, సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. ఆటపాటలతో అకాడమీ ఫుట్‌బాల్ గ్రౌండ్ పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయత, ఐక్యత, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అకాడమీ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు కవిత, డాక్టర్ రమాదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యాదమ్మ, రేణుకతో పాటు ఇతర డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, అధికారులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్' ధర్నాను జయప్రదం చేయండి: సీఐటీయూ

ఇబ్రాహీంపట్నంలో పోస్టర్ ఆవిష్కరణ

ఇబ్రాహీంపట్నం, అక్టోబర్ 16(లోకల్ గైడ్) : కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24, 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న 'ఛలో హైదరాబాద్' మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జే. రుద్రకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఇబ్రాహీంపట్నంలోని పాషా నరహరి స్మారక భవనంలో ఇందుకు సంబంధించిన గోడపత్రికనుసంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు...ఈ సందర్భంగా రుద్రకుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సమగ్ర సామాజిక భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణతో పాటు, పీఆర్సీ అమలు, డీఏల పెంపు మరియు ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెడ్డి

తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ.

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి.

మంత్రి క్యాంప్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు.మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం (ఇందిరా భవన్) లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు .మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలుతీరక్క పూలతో బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మల చుట్టూ చేరి ఆడి పాడారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి మాట్లాడుతూ పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ మన తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతుందని పేర్కొన్నారు.మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, మహిళలందరూ ఐకమత్యంతో పండుగలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.మహిళలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.మహిళల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎగ్గడి సుజాత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, సూరెడ్డి సరస్వతి, స్వాతి కరుణాకర్ రెడ్డి, సదా లక్ష్మీ, స్వరూప, రుద్ర, పద్మ, నారాయణమ్మ, వెంకటమ్మ, సరోజ, నిర్మల, పెరిక లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 26 న చలో హైదరాబాద్.

వంటావార్పు కార్యక్రమం.

కార్మికుల హాజరు పాయింట్ల దగ్గర విరాళాల సేకరణ.

లోకల్ గైడ్ జడ్చర్ల అక్టోబర్ 16 : జడ్చర్ల మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, అక్టోబర్ 26 న చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమం,వంట వార్పు కార్యక్రమానికి, జడ్చర్ల మున్సిపల్ శానిటేషన్ విభాగం కార్మికుల హాజరు పాయింట్ల దగ్గర విరాళాల సేకరణ చేయడం జరిగింది. కావేరమ్మ పేటలో కార్మికుల దగ్గర వసూలు చేసిన డబ్బులను మొత్తం రాష్ట్ర కేంద్రానికి యొక్క విరాళాలు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్, పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేష్, ఉపాధ్యక్షులు యాదయ్య, అంజమ్మ, స్వరూప, అరుణ్ కుమార్, కలమ్మ భీమమ్మ, మాసమ్మ, వెంకటమ్మ, మొగులమ్మ, ఆంజనేయులు, వినో ద్, జవాన్ లు బాల్ వెంకట్, శ్రీనివాసులు,ప్రకాష్,కేశవులు,మరియు ఇతర కార్మికులు పాల్గొన్నారు.

బీఎస్పీ తోనే బహుజనులకు భవిష్యత్తు :

రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాంకృష్ణ

లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా, బ్యూరో ప్రతినిధి : బీఎస్పీ తోనే బహుజనుల జీవితాలకు భవిష్యత్తు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాంకృష్ణ అన్నారు. బీఎస్పీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షతన శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి పార్టీని చేర్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పూలే, అంబేద్కర్, కాన్షీరామ్ సిద్ధాంతాలను ప్రజలకు అందించడం ద్వారా బహుజన రాజ్యాధికార దిశగా ప్రజల్లో ఓటు చైతన్యం పెరుగుతుందని అన్నారు. ప్రస్తుతమున్న పాలకుల విధానాలతో విసిగి వేసారిన ప్రజలు రాష్ట్రంలో, దేశంలో ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని వివరించారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ పోటీలో ఉంటుందని, పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో విజయం సాధించే విధంగా పార్టీని నిర్మించాలని కార్యకర్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాలుగవ జోన్ ఇంచార్జ్ అంతటి నాగన్న, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్, జిల్లా ఉపాధ్యక్షులు చెట్టుకింద ఇసువప్ప, ప్రధాన కార్యదర్శి చెన్నప్ప, కార్యదర్శి కృష్ణంరాజు, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ సౌమ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్, వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గాల ఇంచార్జీలు ఫిరంగి జనార్ధన్, ఊషన్నోళ్ల రమేష్ బాబు, కొడంగల్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కేశవులు, నాయకులు ఆడికె మల్లేష్, టిప్పర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ యువజ న కాంగ్రెస్ నాయకుడు మనోజ్ జన్మదిన వేడుకలు

నారాయణపేట అక్టోబర్ 16: కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన ఉపాధ్యక్షుడు కురువ మనీష్ జన్మదిన వేడుకలు శుక్రవారం నారాయణపేట పట్టణం లోని సి వి ఆర్ భవన్ లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జిల్లా ఇన్చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి మనోజ్ చేతుల మీదుగా కేకు కట్ చేయించి, శాలువా తో ఘనంగా సన్మానించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనోజ్ లాంటి యువ నాయకులు పార్టీకి బలమని, భవిష్య త్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించా లని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోట్ల రవీందర్ రెడ్డి, అఖిల్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎంకు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ సుధాకర్, కోయిలకొండ మండల అధ్యక్షుడు శేఖర్, విద్యాగౌడ్ తదితరులు పాల్గొని కురువ మనోజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జన్వాడ, మిర్జాగూడలో పర్యటించిన డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి

ఫిరంగి నాలా సమస్యతో పాటు

మౌలిక వసతుల కల్పనకు ప్రజల విజ్ఞప్తి

గండిపేట్, అక్టోబర్ 16 (లోకల్ గైడ్): ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో చేపట్టిన 'వన్ డే -- వన్ వార్డ్' కార్యక్రమంలో భాగంగా నార్సింగి సర్కిల్--45 డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి శుక్రవారం జన్వాడ, మిర్జాగూడ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలతో మాట్లాడి ఆయా ప్రాంతాల్లో నెలకొన్న పౌర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

పర్యటనలో భాగంగా జన్వాడ గ్రామంలోని ఫిరంగి నాలాను పరిశీలించిన అధికారులు, సమస్యలపై స్థానికుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. నాలాలో మురుగునీరు ప్రవహించడం వల్ల పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమల బెడద పెరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అదేవిధంగా జన్వాడ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, మంచినీటి సరఫరా సమస్యలను పరిష్కరించడం, అవసరమైన ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయడం, దోమల నివారణకు ఫాగింగ్, యాంటీ లార్వా చర్యలు చేపట్టడం, సీసీ రోడ్లు నిర్మించడం వంటి సమస్యలను డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. నాలాల వద్ద ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు కోరారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్‌ను ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా గ్రామంలోని శివాజీ చౌక్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు

చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, పారిశుధ్య నిర్వహణ మెరుగుపడేందుకు అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమించాలని కోరారు. దేవాలయాలకు సంబంధించిన భూములను పరిరక్షించి, ఆక్రమణలకు తావులేకుండా చూడాలని గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేశారు.

ఇంద్రారెడ్డి నగర్, మిర్జాగూడలోనూ సమస్యలు

ఇంద్రారెడ్డి నగర్, మిర్జాగూడ ప్రాంతాల్లో డ్రైనేజీ, మంచినీటి సరఫరా, దోమల నివారణ, రహదారులు, వీధి దీపాలు తదితర సమస్యలను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు తెలియజేసిన సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రాధాన్యతా క్రమంలో పరిశీలిస్తామని తెలిపారు. సాంకేతికంగా సాధ్యమైన మేరకు, అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణంగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్యం, డ్రైనేజీ, మంచినీరు, వీధి దీపాలు, రహదారులకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించారు. 'వన్ డే -- వన్ వార్డ్' కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు నార్సింగి సర్కిల్--45, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్జాగూడ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, మైసయ్య, ఏఈ సంతోష్, వార్డు ఆఫీసర్ ప్రభాకర్, శానిటేషన్ ఇన్‌చార్జ్ లచ్చిరాం, జన్వాడ, మిర్జాగూడ గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పిఆర్టియుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా సుంకరి బిక్షం గౌడ్ .

ప్రధాన కార్యదర్శిగా బి మధుసూదన్ రెడ్డి ఎన్నిక.

ఎమ్మెల్సీగా బిక్షం గౌడ్ పేరు ప్రకటన

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండలో జరుగుతున్న పి ర్ టీ యు ఆరవ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షునిగా సుంకరి బిక్షం గౌడ్ ప్రధాన కార్యదర్శిగా డి మధుసూదన్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక అయిన సుంకరి బిక్షం, ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయిన మధుసూదన్ రెడ్డి ని రెండవ రోజు కౌన్సిల్ లో ఎన్నికల అధికారులుగా విచ్చేసిన పేరి వెంకట్ రెడ్డి, గుండు లక్ష్మణ్, మనోహర్ రావు లు ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఎమ్మెల్సీ శ్రీపాల్

రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే 72,457 ఆన్లైన్ సభ్యత్వం తో అతిపెద్ద సంఘమైన పిఆర్టియు సంఘ నూతన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన

కార్యదర్శులుగా ఎన్నుకోబడిన బిక్షంగౌడ్, మధుసూదన్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే గురుతరమైన బాధ్యత వీరిపై ఉన్నదని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు ఎమ్మెల్సీ అధికారిక అభ్యర్థిగా ఎంతో ఉద్యమ చరిత్ర ఉన్న ఒక సామాన్యుడు ఈ రోజే రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నిక అయిన సుంకరి బిక్షం గౌడ్ ని ప్రకటించారు.రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి గారు మాట్లాతు ఎంప్లాయిస్ హెల్త్ కార్డ్స్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని, పిఆర్సి సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని తెలియ చేస్తూ రాబోయే గ్రాడ్యుయేట్స్ మ్మెల్సీ ఎన్నికలలో సుంకరి బిక్షం గౌడ్ కి రాష్ట్ర పెన్షనర్స్ సంఘం తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర సంఘ అధ్యక్షునిగా ఎన్నుకోబడిన భిక్షంగౌడ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, పట్టభద్రుల పరిష్కారం కోసం చట్టసభల్లో తన వానిని వినిపించడానికి మీ ముందుకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా వస్తున్నానని తెలియజేశారు. గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో తాత్సారం చేసి మూల్యం చెల్లించుకుందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా సమస్యల పరిష్కారంలో మొండిగా

వ్యవహరిస్తున్నదని తెలియజేశారు. కనీసం ఒకటవ తారీఖున జీతాలు ఇవ్వకుండా గత పాలన ఉన్నంత వరకు అంటే 10 యేండ్ల లో ఒక్కటి అంటే ఒక్కటి ప్రమోషన్ ఇవ్వకుండా దాట వేసిన ఆ పార్టీ అభ్యర్థి కి ఓటేస్తే మనం దానికి మద్దతు ఇచ్చినట్టే అవుతుందని ఈ ప్రభుత్వం వచ్చాక కనీసం ఒక్కటి అంటే ఒక్కటి డిమాండ్స్ నేరవర్చ కుండా మొండిగా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వం అభ్యర్థికి ఓటేస్తే మాకు ఏమి ఇవ్వకున్నా పరవాలేదు అన్నట్టు మద్దతు ప్రకటించి నట్టు అవుతుందని కావున 30 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారంలో అనుభవమున్న, కొట్లాడే నన్ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, పిఆర్టియు సంఘ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి, జగన్మోహన్ గుప్తా, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, ఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారాయణరెడ్డి జానారెడ్డి, గీత, వాణి విజయలక్ష్మి, కళావతి, శ్రీవిద్య జానకి సత్యవతి, 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు మరియు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు

పత్తి కొనుగోలుకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : 2026-27వ్యవసాయ సంవత్సరానికి సంబంధించి జిల్లాలో ప్రత్తి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా,సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి పత్తి కొనుగోలు సమీక్ష సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ లతో హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో ఈ సంవత్సరం 1లక్ష 72వేల141ఎకరాలలో ప్రత్తి సాగు చేయగా,మొత్తం16లక్షల 97వేల161క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని,ఎకరానికి సగటున 9.60 క్వింటాళ్ల దిగుబడిని అంచనా వేసినట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర ప్రకారం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు,లాంగ్ స్టేపుల్ పత్తి ధర క్వింటాలుకు 8వేల 667రూపాయలు,మీడియం స్టేపుల్ పత్తి ధర క్వింటాలకు 8వేల,267రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు.రైతులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పత్తిని విక్రయించి మద్దతు ధర పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలో సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కోసం 11జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించగా,ఇందులో బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో 5,చెన్నూర్ మార్కెట్ కమిటీ పరిధిలో 5,లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ పరిధిలో ఒక జిన్నింగ్ మిల్లును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీని తగ్గించి,కొనుగోలు ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు సిసిఐ అందుబాటులోకి తెచ్చిన కపాస్ కిసాన్ యాప్ వినియోగంపై

రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.రైతులు తమ ఆధార్,ఫోన్ నంబర్,భూమి వివరాలు,పత్తి సాగు వివరాలతో యాప్‌లో నమోదు చేసుకోవాలని,అనుకూలమైన కొనుగోలు కేంద్రం,జిన్నింగ్ మిల్లును ఎంపిక చేసుకుని,తేదీ వారీగా స్లాట్ బుక్ చేసుకున్న అనంతరం ప్రత్తిని విక్రయానికి తీసుకురావచ్చని తెలిపారు.వ్యవసాయ విస్తరణాధికారులు రైతు వేదికలలో రైతులకు పత్తిలో తేమ శాతం,నాణ్యతా ప్రమాణాలు,కపాస్ కిసాన్ యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.నగటు దిగుబడి కంటే ఎక్కువ దిగుబడి సాధించిన రైతుల భూములను ఏఈఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించి,వాస్తవాలను నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం సాఫ్ట్‌వేర్‌లో దిగుబడి పరిమితిని సవరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.డిజిటల్ సంతకం లేని రైతులు,కౌలు రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయాలని,అర్హులైన రైతులందరికీ మద్దతు ధర ప్రయోజనం అందేలా పర్యవేక్షించాలని తెలిపారు.పత్తి కొనుగోలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు శాఖల వారీగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు.ప్రతి మార్కెట్ యార్డులో తేమ కొలిచే యంత్రాలు,ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు,టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి,గ్రామాలలో దండోరా ద్వారా మద్దతు ధరలు,కొనుగోలు కేంద్రాల వివరాలను రైతులకు తెలియజేయాలి.పత్తిని విడిగా,వదులుగా తీసుకురావాలని సూచించాలి.జిన్నింగ్ మిల్లులు,మార్కెట్ యార్డులలోని తూకం యంత్రాలు,వే బ్రిడ్జిలను తనిఖీ చేసి,అవసరమైన కాలిబ్రేషన్ చేపట్టాలి.రద్దీ ఎక్కువగా ఉండే మార్కెట్ ప్రాంతాలలో శాంతిభద్రతల పరిరక్షణకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలి.ప్రత్తి రవాణా వాహనాల రాకపోకలకు ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలి.జిన్నింగ్ మిల్లులు,మార్కెట్ యార్డులలో అగ్నిప్రమాదాల నివారణకు ముందస్తు భద్రతా తనిఖీలు నిర్వహించాలి.సిసిఐ కొనుగోలు కేంద్రాలుగా ప్రతిపాదించిన జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియకు అవసరమైన సాంకేతిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని,విండోస్ 10అంతకంటే ఉన్నతమైన వెర్షన్ కలిగిన కంప్యూటర్,లేజర్ ప్రింటర్,వెబ్ కెమెరా,ఫింగర్‌ప్రింట్ స్కానర్,ఐరిస్ స్కానర్,ఎంబిపిఎస్ కంటే ఎక్కువ వేగం కలిగిన ఇంటర్నెట్ కనెక్షన్,సక్రమంగా తనిఖీ చేసిన వే బ్రిడ్జి కనెక్టివిటీని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేసి,పత్తి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.

ప్రజా పాలనలో మరో ముందడుగు--స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్16(లోకల్ గైడ్ న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంలో భాగంగా నూతనంగా స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టింది అన్నారు. ఆధార్, పాన్ కార్డుల తరహాలో మన్నికగా రూపొందించిన ఈ కార్డుల్లో నకిలీ కార్డులను అరికట్టేందుకు తొమ్మిది రకాల భద్రతా ఫీచర్లను పొందుపరిచారని తెలిపారు.క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కుటుంబ సభ్యుల వివరాలను డిజిటల్ రూపంలో తెలుసుకునే సదుపాయం కల్పించారని అన్నారు. శుక్రవారం రోజున వరంగల్ 31వ డివిజన్ న్యూ శాయంపేటలో కాజీపేట ఎమ్మార్వో సిహెచ్ రాజు తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు చేతుల మీదుగా తెల్ల రేషన్ కార్డులు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్, రేషన్ కార్డు లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శివ జి పి ఓ సుదర్శన్ పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు--అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే మా ప్రజా ప్రభుత్వలక్ష్యం అని తెలియజేశారు.

విద్యుత్ సరఫరాపై క్షేత్రస్థాయిలో సీఎండీ పర్యవేక్షణ

ఖమ్మం : లోకల్ గైడ్ 'సర్కిల్ పరిధిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ఎటీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ శుక్రవారం 220/132/33 కేవీ పెద్దగోపతి సబ్‌స్టేషన్‌ను సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి సబ్‌స్టేషన్ పనితీరు, విద్యుత్ సరఫరా స్థితిగతులను పరిశీలించి, ప్రస్తుత డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ అవసరాలకు విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సాంకేతిక సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఖమ్మం ఎస్ ఈ శ్రీనివాస చారి, డీఈ ఆపరేషన్స్ వైరా,ఏఈ/ఆపరేషన్స్/పెద్దగోపతి, టీజీ ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రకుమార్ రెడ్డి

వికారాబాద్ అసెంబ్లీ బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జి, ప్రముఖ న్యాయవాది ఫిరంగి జనార్ధన్ అడ్వకేట్

వికారాబాద్, లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లా అసెంబ్లీ ఇన్చార్జి ఆయన చేపడుతున్న రాజకీయ మరియు సామాజిక కార్యక్రమాలపై బహుజనుల గొంతుక -- వికారాబాద్ జిల్లా బిఎస్పి ఇన్చార్జి ఫిరంగి జనార్ధన్ అడ్వకేట్ వికారాబాద్ జిల్లా రాజకీయ మరియు సామాజిక రంగాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న నేత ఫిరంగి జనార్ధన్ అడ్వకేట్. వృత్తిరిత్య న్యాయవాదిగా లీగల్ రంగంలో బాధితులకు అండగా నిలుస్తూనే, మరోవైపు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జిగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారు. న్యాయవాదిగా సామాజిక బాధ్యత ఫిరంగి జనార్ధన్ గారు వృత్తిరిత్య న్యాయవాది కావడం వల్ల చట్టాలపై ఉన్న అవగాహనతో పేద, ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనారిటీ వర్గాలకు న్యాయపరమైన సేవలు అందించడంలో ముందుంటారు. క్షేత్రస్థాయిలో అన్యాయానికి గురైన ప్రజలకు న్యాయస్థానాల ద్వారా హక్కులను కల్పించడంలో ఆయన చురుగ్గా వ్యవహరిస్తున్నారు. బిఎస్పి సిద్ధాంతాల ప్రచారం ఉ పార్టీ బలోపేతం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాన్యువర్ కాన్షీరామ్ గారి ఆశయ సాధనకు కట్టుబడి బిఎస్పి సిద్ధాంతాలను గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లడంలో ఆయన ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. వికారాబాద్ జిల్లావ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, యువతను రాజకీయాల్లో భాగస్వామ్యం చేయడం మరియు పార్టీ కమిటీలను బలోపేతం చేయడంలో ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు.

దసరా వేళ అల్లరి మూకలపై పోలీసుల నిఘా..
మహిళలను వేధిస్తే కఠిన చర్యలు!

పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై బైరు గోపి

కారేపల్లి, అక్టోబర్ 15 (లోకల్ గైడ్ న్యూస్): దసరా పండుగను ప్రజలందరూ ప్రశాంతంగా, సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలని కారేపల్లి ఎస్సై బైరు గోపి సూచించారు. పండుగ వేళ యువత అత్యుత్సాహంతో ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా బాధ్యతగా వ్యవహరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లలు బయటకు వెళ్లినప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. పండుగ సందర్భంగా ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. యువత గుంపులుగా చేరి మహిళలను వేధించడం, విజిల్స్ వేయడం, అసభ్యంగా అరవడం, అసభ్యకర వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమని ఎస్సై బైరు గోపి స్పష్టం చేశారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దసరా పండుగను సంతోషంగా జరుపుకుంటూనే ఇతరుల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వాలని, పోలీసులకు సహకరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎస్సై బైరు గోపి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పట్టభద్రులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

తల్లాడ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి సూచన

తల్లాడ: లోకల్ గైడ్: పట్టబద్రులందరూ తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తల్లాడ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా డిగ్రీ పట్టా పొందిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లులందరూ ఓటు హక్కు చేసుకోవాలని వెల్లడించారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

బిజిహెచ్ఎంసీ, పట్టభద్రుల ఎన్నికల్లో విజయమే లక్ష్యం

-రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడటమే నా ఆకాంక్ష: రంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలతో పాటు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర, బలమైన ప్రజా పునాదులు ఉన్నాయని అన్నారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. ఇలాంటి చారిత్రక నేపథ్యం కలిగిన పార్టీలో జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడం తనకు ఎంతో గర్వకారణమని, అదే సమయంలో పార్టీ అభివృద్ధి కోసం మరింత బాధ్యతగా పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోందని తెలిపారు. తనకు ఈ కీలక బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ ఓబీసీ పరిశీలకుడు, మాజీ ఎంపీ వి. హనుమంతరావులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తననియామకానికి సహకరించిన పార్టీ అధిష్ఠానానికి, అభినందనలు తెలిపిన నాయకులకు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు.కాంగ్రెస్ అగ్రనాయకత్వం సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నాయకత్వంపై తనకు పూర్తి విశ్వాసం ఉందని పారిజాత నర్సింహారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడాలన్నది తన ఆకాంక్ష అని, ఆ లక్ష్య సాధనకు తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఎన్నికల్లో పార్టీ విజయానికి సమష్టి కృషిరాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలు, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి సమష్టి కృషి ఎంతో అవసరమని ఆమె అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తూ, ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతానని తెలిపారు. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీ నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతను ఒక పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తానని చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం, ప్రజాసేవ, ఎన్నికల్లో విజయం అనే లక్ష్యాలతో సమన్వయంతో ముందుకు సాగుతానని ఆమె తన తొలి ప్రసంగంలో వెల్లడించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

- ఖమ్మం జిల్లా మహిళా ఉద్యోగుల భాగస్వామ్యంతో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- ఖమ్మం జిల్లా నాయకులు హాజరు

ఖమ్మం: లోకల్ గైడ్ : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, మహిళా విభాగం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఉత్సాహభరితమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మానవ జీవనానికి ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ, తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పారు. టీజీఓ జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందని, పూలతో బతుకమ్మను పేర్చి ప్రకృతిని ఆరాధించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి పట్ల కృతజ్ఞతాభావం, కుటుంబ సంక్షేమం, సమాజ శ్రేయస్సు వంటి విలువలను ఈ పండుగ ప్రతిబింబిస్తుందని కార్యక్రమంలో పేర్కొన్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర స్థానిక పూలతో బతుకమ్మలను పేర్చడం తెలంగాణ గ్రామీణ జీవన సౌందర్యానికి, స్థానిక జీవవైవిధ్యానికి నిదర్శనమని తెలిపారు. టీజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు, సామాజిక సమైక్యతకు ప్రతీక అని నిర్వాహకులు పేర్కొన్నారు. తరతరాలుగా మహిళలు తమ సంస్కృతి, సంప్రదాయాలను పాటల రూపంలో, ఆచారాల రూపంలో భావితరాలకు అందిస్తున్నారని, ఇటువంటి పండుగలు తెలంగాణ వారసత్వ సంపదను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. టీఎన్జీవో అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలనలో మహిళా ఉద్యోగులు నిర్వహిస్తున్న పాత్ర ఎంతో కీలకమైనదని, విధి నిర్వహణలో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు కుటుంబ, సామాజిక బాధ్యతలను కూడా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న మహిళల సేవలు అభినందనీయమని కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు. ఉద్యోగినులు తమ దైనందిన విధుల ఒత్తిడిని పక్కనపెట్టి, ఒకే వేదికపై సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం మహిళా సాధికారతకు, పరస్పర సహకారానికి, ఆత్మీయ బంధాలకు నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. టీజీవో మహిళ అధ్యక్ష కార్యదర్శులు, జి.ఉషశ్రీ, పి సుధారాణి మాట్లాడుతూఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మహిళా ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పరస్పర పరిచయాలను బలోపేతం చేస్తాయని, ఉద్యోగుల మధ్య స్నేహభావం, సహకారం, పరస్పర గౌరవం పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఒకే కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండటం ద్వారా కార్యాలయాల్లో సానుకూల వాతావరణం ఏర్పడుతుందని, సమిష్టి కృషితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. వివిధ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ సంఘాల మధ్య ఐక్యత ఎంతో అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల సమస్యలపై సమిష్టిగా స్పందించడానికి, పరస్పర సహకారంతో ముందుకు సాగడానికి ఇలాంటి సాంస్కృతిక సమావేశాలు వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఉద్యోగుల వృత్తిపరమైన ప్రయోజనాలతో పాటు వారి సాంస్కృతిక, సామాజిక ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఉద్యోగుల మధ్య సోదరభావం, పరస్పర గౌరవం, సహకారం మరింత బలపడినప్పుడే సంఘటిత శక్తి పెరుగుతుందని, ఐక్యతతోనే ఉద్యోగుల సంక్షేమం, ప్రజాసేవ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా సాధించవచ్చని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు మన పండుగల విశిష్టతను పరిచయం చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ ఐకమత్యంతో, పరస్పర సహకారంతో ముందుకు సాగుతూ, ప్రజలకు నిబద్ధతతో సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ బతుకమ్మ సంబరాలకు కొనిదెన శ్రీనివాసరావు కార్యదర్శి టివిన్జీవో, ప్రమీల డిప్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్, నీరజ ప్రిన్సిపాల్, ప్రమీల అధ్యక్షులు జిజేఎల్ఏ, అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, గంగవరపు నరేందర్ అసోసియేట్ అధ్యక్షులు, సూరంపల్లి రాంబాబు కోశాధికారి, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సైదులు రంజాన్ ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు, కొండపల్లి శేషు ప్రసాద్ అధ్యక్షులు హౌస్ బిల్డింగ్ సొసైటీ, డాక్టర్ పి. విజయ్ కుమార్ కార్యదర్శి, తాలూరి శ్రీకాంత్ టీఎన్జీవో నాయకులు, కే రుక్మారావు అధ్యక్షులు హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్, కోడి లింగయ్య గౌరవాధ్యక్షులు ఫోర్త్ క్లాస్ అసోసియేషన్, బిక్కు అధ్యక్షులు, కాంపాటి వెంకటరమణ కార్యదర్శి, పొట్ట పెంజర్ రామయ్య , షేక్ రంజాన్ అధ్యక్షులు యుటిఎఫ్ , గ్రామపంచాయతీ అసోసియేషన్ గురుమూర్తి, నాగులు మీరా, ఎస్ సుధాకర్ అధ్యక్షులు మున్సిపల్ అసోసియేషన్, బుర్రి వెంకటేశ్వర్లు మున్సిపల్ అసోసియేషన్, టీజీవో నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, కరుణశ్రీ, జి.రమేష్, మోదు వెంకటేశ్వర్లు, డాక్టర్ బురుగు శ్రీనివాసు, కరుణశ్రీ,అరుణ జ్యోతి, రాంబాబు డిపిఓ, ఎస్సీ గౌస్, టీజీవోఖమ్మం జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏజి), ఖమ్మం జిల్లా నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా ఉద్యోగులు సంప్రదాయ బతుకమ్మ పాటలతో, ఉత్సాహభరితమైన పాల్గొనికతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఇందిరమ్మ మహిళా డెయిరీ లబ్ధిదారులకు పశువుల షెడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి ...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

250 మంది లబ్ధిదారులకు పాడి పశువుల కొనుగోలుకు ఏర్పాట్లు

ప్రతి 1,000 పశువులకు 3 మహిళా స్వయం సహాయక సంఘాలతో ఒక క్లస్టర్ ఏర్పాటు చేయాలి

10 వేల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

ఇందిరా మహిళా డెయిరీపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, అక్టోబర్- 16: లోకల్ గైడ్ : ఇందిరమ్మ మహిళా డెయిరీ పథకం క్రింద పాడి పశువుల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటు, పశువుల షెడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇందిరమ్మ మహిళా డెయిరీ పథకానికి సంబంధించి పశువుల షెడ్ల నిర్మాణం, పాడి పశువుల కొనుగోలు, పశుగ్రాసం సాగు, మహిళలకు నైపుణ్య శిక్షణ తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో పాడి పశువుల కొనుగోలుకు ప్రస్తుత విడతలో మరో 250 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. వీరికి సంబంధించి ప్రత్యేక నాన్ ఆపరేటివ్ బ్యాంకు ఖాతాలను తెరవాలని అధికారులకు సూచించారు.250 మంది లబ్ధిదారులకు విబి-జి రామ్ జి పథకం క్రింద పశువుల షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.పశువుల షెడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి:మధిర నియోజకవర్గంలో మొత్తం 3,106 పశువుల షెడ్లు మంజూరు కాగా, 354 షెడ్ల నిర్మాణ మంజూరు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం వీబీ రామ్ జీ పథకం క్రింద 171 పశువుల షెడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, ఇప్పటికే 147 షెడ్ల నిర్మాణం పూర్తయిందని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న షెడ్ల నిర్మాణ పనులను సమీక్షిస్తూ, నిర్దేశిత లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పశువుల షెడ్ల నిర్మాణానికి రూ.85 వేల సబ్సిడీతో పాటు, సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు అదనంగా రూ.70 వేల సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశా లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు.పశుగ్రాసం సాగుకు అవసరమైన భూములను గుర్తించాలి:పాడి పశువులకు ఏడాది పొడవునా అవసరమైన పశుగ్రాసాన్ని అందుబాటులో ఉంచేందుకు ప్రతి క్లస్టర్ పరిధిలో పశుగ్రాసం అవసరాలను ముందుగానే అంచనా వేయాలని కలెక్టర్ సూచించారు. పశుగ్రాసం సాగుకు అనువైన భూములను గుర్తించి, అవసరమైన సాగు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు.గరిష్ఠంగా 200 ఎకరాల వరకు పశుగ్రాసం సాగు చేయగల మహిళా స్వయం సహాయక సంఘాలను ఎంపిక చేయాలని తెలిపారు. ప్రతి 1,000 పశువులకు మూడు మహిళా స్వయం సహాయక సంఘాలను అనుసంధానించి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేయాలని సూచించారు. పశువులకు అవసరమైన మేత నిరంతరంగా అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.మధిర నియోజకవర్గంలో 10 వేల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ:ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గంలో 10 వేల మంది మహిళలకు నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.నైపుణ్య శిక్షణకు పూర్తి వ్యయ అంచనాతో పాటు, శిక్షణ కేంద్రాల షెడ్ల నిర్మాణానికి వ్యయ అంచనాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. శిక్షణ కోసం అవసరమైన మౌళిక సదుపాయాలు, యంత్రాలు, నిధుల అంచనాలను సమగ్రంగా సిద్ధం చేయాలని సూచించారు.మహిళలకు ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు, పాడి పశువుల పెంపకం ద్వారా ఆదాయం పొందేలా ఇందిరమ్మ మహిళా డెయిరీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డీవో శ్రీరామ్, జిల్లా పశు సంవర్ధక అధికారి పురందర్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఫిరంగి, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఉద్యాన పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటించాలి

రైతులకు వికారాబాద్ జిల్లా ఉద్యానవన అధికారి ఎం.ఏ. సత్తార్ సూచన

జిల్లాలో 34 శాతం వర్షపాతం లోటు.. నీటిని పొదుపుగా వాడుకోవాలని పిలుపు

లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని ఉద్యాన రైతులు పంటలలో తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల అధికారి ఎం.ఏ. సత్తార్ ఒక ప్రకటనలో సూచించారు. వాతావరణ పరిస్థితులు: ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 32--33 డిగ్రీల సెల్సియస్, కనిష్ఠంగా 21--22 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. అక్టోబర్ 15 నుంచి 17 వరకు ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్టోబర్ 18 నుంచి 21 వరకు ఎండ తీవ్రత స్వల్పంగా పెరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే ఐదు రోజుల్లో వర్షాలు పడే అవకాశాలు తక్కువగా ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30--40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. జిల్లాలో వర్షపాతం వివరాలు: జూన్ 1 నుంచి అక్టోబర్ 14 వరకు వికారాబాద్ జిల్లా సాధారణ వర్షపాతం 715.9 మి.మీ. కాగా, ఇప్పటివరకు 474.9 మి.మీ. మాత్రమే నమోదైందని తెలిపారు. సాధారణ వర్షపాతంతో పోలిస్తే 34 శాతం లోటు నమోదైనందున, రైతులు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ పంటల్లో తేమను కాపాడుకోవాలని కోరారు. వివిధ పంటల్లో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు: కూరగాయల పంటలు: పొలాల్లో కలుపు మొక్కలను తొలగించి నేలలో తేమను సంరక్షించాలి. డ్రిప్ లేదా స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి. పొడి వాతావరణం వల్ల 'బూడిద తెగులు' ఆశించే అవకాశం ఉన్నందున, తెగులు లక్షణాలు కనిపిస్తే అధికారికంగా సిఫారసు చేసిన మందులను మాత్రమే వాడాలి. మిరప పంట: డ్రిప్ పద్ధతిలో తగినంత నీటిని అందించాలి. ఎండు కొమ్మ తెగులు (డైబ్యాక్) సోకిన భాగాలను తెగులు ఉన్న చోటి కంటే కాస్త దిగువకు కత్తిరించి నాశనం చేయాలి. నివారణకు లీటరు నీటికి కాపర్ ఆక్సీక్లోరైడ్ 2.5--3 గ్రాములు లేదా మాంకోజెబ్ 2--2.5 గ్రాముల మోతాదులో పిచికారీ చేయాలి. పండ్ల తోటలు: మామిడి: బెరడులో ఆశ్రయించే హాపర్ల నివారణకు సిఫారసు చేసిన పురుగుమందులు వాడాలి. పూత ప్రారంభమయ్యే వరకు నీటి తడులు ఇవ్వకూడదు. జామ: క్యాంకర్ తెగులు సోకిన పండ్లు, ఎండిన కొమ్మలను తొలగించి నాశనం చేయాలి. పండ్ల ఈగ నివారణకు ఎకరానికి 8--10 మిథైల్ యూజినాల్ ఎర ట్రాప్‌లను ఏర్పాటు చేయాలి. సిట్రస్ (నిమ్మ, బత్తాయి): సిట్రస్ క్యాంకర్ నివారణకు లీటరు నీటికి కాపర్ ఆక్సీక్లోరైడ్ (50 డ్ల్యూ) 3 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. పసుపు, అల్లం: నేల స్వభావాన్ని బట్టి భారీ నేలల్లో 2--3 తడులు, తేలికపాటి నేలల్లో 3--5 తడులు ఇవ్వాలి. పసుపులో 'మొవ్వు తొలిచే పురుగు', అల్లంలో 'ఆకు చుట్ట పురుగు' నివారణకు అనుకూలమైన పురుగుమందులను వినియోగించాలి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\